సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | శనివారం 27 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 277
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

- కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్
- ప్రీమియం లేకుండా బీమా కవరేజ్
- ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,సెప్టెంబర్26(సాక్ష్యం): దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో

మిగతా 3 లో..

## ట్రంప్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ

వాషింగ్టన్,సెప్టెంబర్26(సాక్ష్యం): రత్– పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు చేస్తున్న వేళ మరో కీలక పరిణామం జరిగింది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. వీరి వెంట పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్,

2 లో

## నాటో చీఫ్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

- నాటో లాంటి కీలక సంస్థల బాధ్యతగా వ్యవహరించాలి
- నిరాధార, ఊహాజనిత వ్యాఖ్యలు ఆమోదనీయం కాదు
- నాటో చీఫ్ వ్యాఖ్యలకు భారత విదేశాంగ శాఖ కౌంటర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(సాక్ష్యం): నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె వ్యాఖ్యలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం

2 లో

## బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): అంబర్‌పేటలో పునర్నించిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని ఆదివారానికి వాయిదా వేశారు. హైదరాబాద్ నగరంలోని

2 లో

## పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్

హాజరుకానున్న సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం

2 లో

# 42%కు సై..



## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ జారీ
- కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- నేడు ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ
- స్థానిక ఎన్నికలకు వడివడిగా అడుగులు
- సోమవారం షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం!
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు..!
- రెండు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు!!

హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉ న్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ణ, 243ు%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న %దీజ% కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %ూజ, ూ, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్,

మిగతా 2 లో..

## తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ జీవో జారీ

అక్టోబరు 1న ఆయన డీజీపీగా బాధ్యతలు

ప్రస్తుతం ఇంటెలిజెన్స్ డీజీగా బాధ్యతలు



హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2 లో..



# తడిసి ముద్దయిన నగరం

- ఇబ్బందులు పడ్డ నగరవాసులు
- హైదరాబాద్‌లో వర్షానికి మూసీకి వరద
- మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం
- మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు
- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్
- పలు విమానాల దారి మళ్లింపు
- భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరిం చాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి.



దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్

మిగతా 3 లో..

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

- ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
- భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు



వాషింగ్టన్,సెప్టెంబర్26(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా

మిగతా 2 లో..

## స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం):



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకూ కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ-కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్‌అండ్‌టి నిష్క్రమణ

మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): సిఎం రేవంత్ వైఖరి వల్ళే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు-చెప్పారు. తెలంగాణ భవన్‌లో

మిగతా 2 లో..



## బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఖరారు

జూబ్లీహిల్స్‌పై కేసీఆర్ సమాలోచనలు

సీనియర్ నేతలతో పరిస్థితులపై సమీక్ష

చాకలి ఐలమ్మకు కేసీఆర్ నివాళి



హైదరాబాద్,సెప్టెంబర్26(సాక్ష్యం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది.అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో

మిగతా 3 లో..

# సంపాదకీయం

## రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్దాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిన వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్దాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్దాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

## బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

మొదటిపేజీ తరువాయి..

బాగ్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైంది. పెద్దమొత్తంలో భవంతులు వెలిశాయి. మిగిలిన కొద్ది స్థలం కూడా కబ్జాదారుల చేతుల్లో ఉంది. దాన్ని వాహనాల పార్కింగ్ స్థలంగా వినియోగించుకునేవారు. ముళ్ల కంపలు, చెత్తాచెదారం వేసేవారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత బతుకమ్మ కుంట ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ దస్త్రాలను ఆధారాలుగా చూపారు. రంగంలోకి దిగిన హైడ్రా.. ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంది. అక్కడ ఎక్స్‌కవేటర్లతో తవ్వగా మీటరు లోతులోనే నీరు ఉబికివచ్చింది. దాదాపు రూ.7.15 కోట్లు- వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దింది. చిన్న పిల్లలు ఆడేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు బెంచీలు తదితరాలు ఏర్పాటు-చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది.



# 42%కు సై..

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% %దీజ% కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. “జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు” అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేయడంతో.. ఎన్నికల నిర్వహణకు లైన్‌క్లియర్ అయింది. సోమవారం షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. అన్ని వ్యవహారాలు పూర్తయితే ఆదివారం సాయంత్రానికే షెడ్యూల్ వచ్చే అవకాశం కూడా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తరువాత రెండు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. ఎన్నికల నిర్వహణ, అందుకు అవసరమైన సిబ్బంది, సహా తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పంచాయతీరాజ్ శాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య, ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం శనివారం కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్‌ల వారీగా ఏయే సామాజికవర్గానికి ఎంత మేర రిజర్వేషన్లు రానున్నాయనే అంశంతోపాటు జనరల్ స్థానాలు, మహిళలకు రాబోయే స్థానాలకు లాటరీ ద్వారా రిజర్వేషన్లను శనివారం ఖరారు చేయనున్నారు. కాగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వ జారీ చేసిన జీవో నంబరు 9ను అన్వయించుకొని పంచాయతీరాజ్ శాఖ రెండు ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక వర్గాల వారీగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయాలంటూ ఎంపీపీ, జిల్లా పరిషత్‌ల కోసం జీవో నంబరు 41, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల కోసం జీవో నంబరు 42ను విడుదల చేసింది. ఆయా జీవోలను ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లకు పంపింది. ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న సూచనల ప్రకారం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్ల వ్యవహారం తేలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతూ.. ఎన్నికల నిర్వహణ కు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ.. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను కలిపి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంచాయతీరాజ్ శాఖ శనివారం లేఖ రాయనున్నట్టు తెలిసింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనుండగా.. సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవో, ఎంపీపీ, జడ్పీటీసీల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. ఇక జడ్పీ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఖరారు చేస్తారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2011 నాటి జనాభా ప్రకారం ఖరారు చేయనుండగా.. బీసీ రిజర్వేషన్లను 2024లో నిర్వహించిన కులగణన వివరాల ఆధారంగా ఖరారు చేయనున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో 50 శాతం స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిలో కేటాయిస్తారు. వంద శాతం ఎస్సీ, ఎస్టీ గ్రామాలున్న చోట ఆ సామాజికవర్గానికే రిజర్వేషన్ కల్పిస్తారు. అందులోనూ మహిళలకు 50 శాతం కేటాయిస్తారు. 2018లో తీసుకొచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లలో సవరణలు చేయడంతో (వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్‌పర్సన్ల) రిజర్వేషన్ల విధానంలో మార్పులు జరిగాయి. దాని ప్రకారం రిజర్వేషన్లు రొటేషన్ పద్ధతిలో ఉండాలని చట్టంలో స్పష్టం చేశారు. ఆ మేరకే ఇప్పుడు రిజర్వేషన్లను మార్చనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటాయింపులు పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా ఉంచుతారు.

రిజర్వేషన్లన్నీ తేలిన తరువాత గెజిట్ ప్రచురిస్తారు. ఈసారి జరగబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాలవారీ రిజర్వేషన్లు మారనున్నాయి. రాష్ట్రంలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు, 565 మండలాలు, 31 జిల్లాలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. వీటి ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. ఉదాహరణకు.. గత ఎన్నికల సమయంలో అన్ని సామాజికవర్గాలు కలిసి ఉన్న ఓ గ్రామంలో అక్కడి జనాభా ప్రకారం బీసీ/ఎస్సీ/ఎస్టీ/జనరల్‌కు కేటాయించి ఉంటే అందులో మార్పులుంటాయి. అంటే గతంలో రిజర్వేషన్ కల్పించిన వర్గానికి కాకుండా ఈసారి మరో వర్గానికి అవకాశం కల్పిస్తారు.

## తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హాయంలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు. ఆయన పాతబస్తీ డీసీపీగా ఉన్న సమయంలోనే మక్కా మసీదులో బాంబు పేలుడు జరగ్గా.. ఆ సమయంలో అల్లర్లు మరింత విస్తరించకుండా కట్టడి చేశారు. రోడ్ సేఫ్టీ విభాగం, రైల్వే పోలీసు విభాగంలోనూ ఆయన పనిచేశారు. శివధర్‌రెడ్డికి భార్య హేమలత, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృదు స్వభావి, వివాద రహితుడు, పోలీసుల పట్ల మానవీయ కోణం ఉన్న శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు పోలీసు అధికారుల సంఘం సభ్యులు పేర్కొన్నారు. కాగా, నూతన డీజీపీ నియామకం పూర్తవడంతో ప్రభుత్వం ఐపీఎసల బదిలీలపై దృష్టి సారించింది. పలు పోస్టుల్లో సుదీర్ఘకాలం పనిచేస్తున్న వారితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బదిలీ చేయడానికి కసరత్తు ప్రారంభించింది. కీలక పోస్టుల్లో ఉన్న పలువురు ఐపీఎసల బదిలీలు జరగవచ్చని తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఎవరిని నియమిస్తారన్న విషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొంతమంది పోలీసు కమిషనర్లు, డీఐజీలు, ఐజీలు, ఎస్పీలు, డీసీపీలను సైతం బదిలీ చేస్తారని సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి ఆశించిన మేరకు పనితీరు లేని ఐపీఎసలపై బదిలీ వేటు తప్పదని సమాచారం.

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

మొదటిపేజీ తరువాయి..

దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%లూ=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కోల్ ఇండియా లిమిటెడ్ , దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, “సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది.” ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

మొదటిపేజీ తరువాయి..

అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు-చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్అండ్‌టి నిష్క్రమణ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400



కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ- కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ- మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.

## పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

మొదటిపేజీ తరువాయి..

జరుగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు-చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు- సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

## నాటో చీఫ్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

మొదటిపేజీ తరువాయి..

గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటివి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. ఉక్రెయిన్ యుద్ధంపై భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుకున్నట్లు నాటో చీఫ్ మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలు చూశాం. అవన్నీ కూడా పూర్తిగా అవాస్తం, నిరాధారమైనవి. ఏ సమయంలో కూడా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఈ విషయంపై మాట్లాడలేదు. అసలు ఇలాంటి చర్చలే జరగలేదు. నాటో లాంటి కీలక సంస్థల నాయకులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రధాని మోదీపై నిరాధార, ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదనీయం కాదు. ఇంతకుముందు చెప్పినట్లుగానే భారతీయ వినియోగదారులకు తక్కువ ధరకు అందేలా ఇంధన దిగుమతులు చేసుకుంటాం. భారత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాని తెలిపారు. అంతకుముందు ఉక్రెయిన్ యుద్ధంపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చెప్పారు. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. “భారత్‌పై అమెరికా విధిస్తోన్న సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్ సుంకాలతో ఇబ్బందులు పడుతోంది. దీంతో పుతిన్‌కు భారత్ నుంచి ఫోన్ వెళ్లింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారనే దానిపై పుతిన్‌ను నరేంద్ర మోదీ ఆరా తీశారు” అని రుటే అన్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై మొదటగా 25శాతం సుంకాలు విధించింది అమెరికా. ఆ తర్వాత వాటిపై మరో 25శాతం పెనాల్టీ విధించి మొత్తం 50శాతానికి చేసింది. ఇలా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శిస్తున్నారు. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదని, ఈ రక్తపాతాన్ని ఆపేందుకు మరిన్ని శక్తివంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నానని తెలిపారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తుందని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు అసహనం వ్యక్తంచేశారు. అయితే, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత్ చర్చలు జరుపుతూనే ఉంది.

## ట్రంప్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఉన్నారు. అయితే ఈ భేటీకి మీడియాను అనుమతించలేదు. కావున ఇరుదేశాల ప్రధానులు ఏ విషయంపై చర్చలు జరిపారన్నదానిపై స్పష్టత లేదు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్స్‌లో భాగంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌ను మొదటిసారిగా సందర్శించారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.52 గంటలకు షరీఫ్ బృందం శ్వేతసౌధంకు చేరుకుంది. ఆ సమయంలో ట్రంప్ మీడియా సమావేశంలో ఉండడం వల్ల దాదాపు గంట పాటు అమెరికా అధ్యక్షుడి కోసం పాక్ నేతలు వేచి చూడాల్సి వచ్చింది. మీడియా సమావేశంలో పాల్గొన్న ట్రంప్ పాక్ ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన ఒక గొప్పనేత, గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మీడియా సమావేశం అనంతరం ఓవల్ కార్యాలయానికి చేరుకున్న ట్రంప్ షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ 2015లో వైట్‌హౌస్‌ను సందర్శించారు. రెండు దేశాలు పాకిస్థాన్ దిగుమతులపై 19 శాతం సుంకాన్ని విధించే వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఏడాది జూన్ నెలలో భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. శ్వేతసౌధంలోని క్యాబినెట్ గదిలో విందు ఇచ్చారు. తాజా జరిగిన ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోవైపు గురువారం న్యూయార్క్‌లో జరిగిన %+%20 విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రస్తావించారు. ఉగ్రవాదం పట్ల ప్రపంచం ఏ మాత్రం సహనం చూపకూడదని అన్నారు. ఉగ్రవాదుల మధ్య విస్తృత నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకునేవారే అంతర్జాతీయ సమాజానికి పెద్ద సేవ చేస్తారని జైశంకర్ వివరించారు. ఆర్థిక అస్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం వంటి సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటోందని, ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థలు సంక్షోభాలను పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. ఐరాసలో సంస్కరణల అవసరం ఎప్పుడూ లేనంతగా ఉందని, ప్రపంచ పాలనను మరింత నిర్మాణాత్మకంగా జవాబుదారీగా మార్చాలని పిలుపునిచ్చారు. %+%20 సభ్య దేశాలకు ప్రపంచ స్థిరత్వాన్ని బలోపేతం చేసే బాధ్యత ఉందని, చర్చల ద్వారా ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలని సూచించారు.

# తడిసి ముద్దయిన నగరం




మొదటిపేజీ తరువాయి..

మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణతో పాటు- హైదరాబాద్ నగరంలో కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాలను దారి మళ్లిస్తున్నట్లు- శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా – హైదరాబాద్ ముంబై – హైదరాబాద్, పూణే నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావం ఇలాగే ఉంటే.. ఇంకా మరికొన్ని విమానాలను కూడా దారి మళ్లించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే వానల కారణంగా విమాన రాకపోకలకు కూడా ఆలస్యం అవుతోందని చెప్పుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. విమానాల రాకపోకలకు ఆలస్యం, మళ్లింపు విషయాన్ని ప్రయాణికులు గమనించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు.ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## బీహార్‌లో ఎన్నికల తాయిలం

న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్26(సాక్ష్యం): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశు పోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్, పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ వారు **డి.వి. రామరాజు తండ్రి డి. జగన్నాథ రాజుకు** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గండిమైసమ్మ- దుండిగల్ మండలం, ధూలపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నెం. 170/పార్ట్‌లోని 150.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నం. 189/పార్ట్ కు సంబంధించి గృహ/తనఖా రుణాన్ని అందించాలనుకుంటున్నారు.
ఏదైనా వ్యక్తిగత బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రభుత్వ లేదా ప్రైవేట్ & కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని ఏజెన్సీలు క్లెయిమ్ హక్కులు, ఒప్పందాలు, తనఖాలు, కోర్టు కేసులు కలిగి ఉంటే, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి **7 రోజుల (ఏడు రోజులు)** వ్యవధిలోపు అన్ని అసలు సంబంధిత పత్రాలతో ఆ ఆస్తికి సంబంధించి దిగువ సంతకందారును సంప్రదించవచ్చు. లేనిపక్షంలో నా క్లయింట్ చట్టం ప్రకారం ముందుకు సాగి గృహ రుణం/ తనఖా రుణం మంజూరు చేయడం జరుగుతుంది. గడువు తేదీ తర్వాత లేవనెత్తిన అభ్యంతరాలను స్వీకరించరు.

**ఆర్. వెంకటేశ్వర్ రావు** B.A., LL.B.,
**అడ్వకేట్**
ఇం.నం. **5-3-29, రామాలయం గుడి సమీపంలో కూకట్‌పల్లి (గ్రా),**
**హైదరాబాద్- 72.**
**సెల్: 8519985749, 9391093566**

## బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి




మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది. పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి) ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మకి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## హైడ్రా చర్యలతో చెరువులకు కళ

### బతుకమ్మ కుంటకు దక్కిన మోక్షం

హైదరాబాద్, సెప్టెంబర్26(సాక్ష్యం): హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను అమలు చేస్తోంది. బతుకమ్మ కుంటను రక్షించడం ఓ పెద్ద విజయంగా చూడాలి. నిజానికి శుక్రవారం ఇది ప్రారంభం కావాల్సి ఉన్నా వర్షాల కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే అనేక చెరువులకు హైడ్రా విముక్తి కలిగించింది. అనేక ఆక్రమణలను తొలగించింది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా



ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్సీ పటాలు ఉపయోగపడతాయి. ఎన్ఆర్ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979–2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.



## బీర్ల ఐలయ్యవి పార్టీ వ్యతిరేక చర్యలు

### ఎమ్మెల్యే సామేలు సంచలన వ్యాఖ్యలు

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్26(సాక్ష్యం): ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు మానుకుని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేసుకోవాలన్నారు. భువనగిరిలో మీడియాతో మందుల సామేల్ మాట్లాడారు. మదర్ డైరీ ఎన్నికల్లో తమ జిల్లా నాయకులు కొంతమంది బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు- ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ మీకు బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొందపెట్టవద్దన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య తన పదవులకు రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని బొందపెట్టె- ప్రయత్నం చేస్తున్నట్లు- మండిపడ్డారు. రేమదర్ డైరీ ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చైర్మన్లను వేడుకుంటున్నట్లు- చెప్పారు. ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ జంగిలి పనులు, లఫంగ పనులు చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే నాయకులు, కార్యకర్తలు వారికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

**IDBI BANK**
CIN:65190MH2004GOI148838

**IDBI బ్యాంక్ లిమిటెడ్**
గచ్చిబౌలి బ్రాంచ్, JNIBF, IIIT జంక్షన్
గచ్చిబౌలి, హైదరాబాద్ తెలంగాణ, పిన్-500032 బోర్డు లైన్ 1 : 040-23002211/2/3/4

ఈ క్రింది లాకర్ ఖాతాలకు సంబంధించిన మా గచ్చిబౌలి బ్రాంచ్ యొక్క లాకర్ హోల్డర్లకు మేము వారికి వివిధ నోటీసులు మరియు డిమాండ్లు చేసినప్పటికీ చాలా కాలంగా నిర్దేశించిన లాకర్ అద్దె చెల్లించడంలో విఫలమయ్యారని మరియు నిర్లక్ష్యం చేశారని మీకు తెలియజేయడానికి ఇది. లాకర్ హోల్డర్(లు) అంగీకరించిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం, అద్దె చెల్లించని సందర్భంలో బ్యాంకు ఆ లాకర్లను పగలగొట్టడానికి స్వేచ్ఛను కలిగి ఉంటుంది. దీని ప్రకారం, 29.12.2025న లాంఛనాలను పూర్తి చేయడం ద్వారా ఆ లాకర్‌ను పగలగొట్టాలని ప్రతిపాదించబడింది మరియు సంబంధిత లాకర్ హోల్డర్లు గడువు తేదీకి ముందే శాఖను సంప్రదించి చర్య తీసుకోకుండా ఉండటానికి బకాయిలను పరిష్కరించుకోవాలని సూచించడం జరుగుతుంది.
బ్రేక్ ఓపెన్ ఛార్జీలను అద్దెదారులు భరించాలి మరియు అద్దె బకాయిలు / ఇతర ఛార్జీలు మొదలైన వాటితో పాటు వాటిని తిరిగి పొందడానికి చట్టపరమైన చర్య తీసుకునే హక్కు బ్యాంకుకు ఉంది.

| నం. | లాకర్ నం. | తేదీ నుండి బకాయి | పేరు మరియు చిరునామా |
|---|---|---|---|
| 1 | G2 – 1 | 01/04/2022 | **శ్రీమతి స్మృతి ఆండీ & శ్రీ అలోక్ బల్దా** ప్లాట్ నెం: 32, సైబర్ మెడోస్, మస్జిద్ బండా, బొటానికల్ గార్డెన్ రోడ్, కొండాపూర్, హైదరాబాద్, పిన్ కోడ్-500084. |

తేది: 29-09-2025
ప్రదేశం: గచ్చిబౌలి
సం/-
అధీకృత అధికారి

**Union Bank** of India
బ్రాంచ్ పేరు-సంగారెడ్డి మెయిన్
చిరునామా - మెయిన్ రోడ్, సంగారెడ్డి, 502001
Email: ubin0810291@unionbankofindia.bank

**సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు**
**తేదీ: 28.08.2025**
**ప్రదేశం: సంగారెడ్డి**

**టు, రుణగ్రహీత: శ్రీ సి సుభాష్ రావు తండ్రి లేట్ సి రామారావు చిరునామా:** 8-80/4/1, మంజీరానగర్, సంగారెడ్డి, జిల్లా సంగారెడ్డి- 502001, తెలంగాణా **మొబై:** 9490866814. **సహ-రుణగ్రహీత: శ్రీమతి సి శోభా బాయి భర్త సి సుభాష్ రావు** చిరునామా: :8- 80/4/1, మంజీరానగర్, సంగారెడ్డి, జిల్లా సంగారెడ్డి-502001, తెలంగాణా. **కో-ఆబ్లిగెంట్:** శ్రీ సి సతీష్ కుమార్ తండ్రి **రఘోత్తమ రావు చిరునామా:** ఇం.నం. 4-7-147/B ప్రశాంత్ నగర్ కాలనీ, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా **మొబై:** 9010004063
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2)తో పాటు చదువబడు సెక్షన్ 13(3) క్రింద నోటీసు.
ఇందులో చిరునామాదారు నం. 1, 2 & 3 మా సంగారెడ్డి మెయిన్ బ్రాంచ్ నుండి కింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీని చెల్లించడంలో/ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించడంలో విఫలమయ్యారు అందువల్ల, ఇన్‌కం రికగ్నిషన్ మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించిన RBI మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతా/లు 04-08-2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. ప్రస్తుత తేదీ నాటికి **రూ. 8,64,010/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల పది మాత్రమే) + వడ్డీ + ఇతర ఛార్జీలు** మీ ఖాతా/ల పై బకాయి ఉన్నాయి.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి నంబర్ 1, 2 & 3 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| ఫెసిలిటీ రకం | ఎన్‌పిఏ తేదీ అంటే 04.08.2025 నాటికి బకాయి మొత్తం (రూ.ల్లో) | 06.04.2025 నుండి 28.08.2025 విధించబడని వడ్డీ (రూ.ల్లో) | పీనల్ ఇంట్రెస్ట్ (సింపుల్) (రూ.ల్లో) | బ్యాంకు ద్వారా అయిన ఖర్చు/ఛార్జీలు (రూ.ల్లో) | NPA తేదీ నుండి అంటే 04.08.2025 నుండి అందుకున్న క్రెడిట్‌లు | 28.08.2025 నాటికి మొత్తం బకాయిలు (రూ.ల్లో) |
|---|---|---|---|---|---|---|
| 102930100011933 (HLPGN) | 8,64,010.00 | 30,447.00 | 275.00 | 0.00 | 16000.00 | 8,78,732.00 |

**మొత్తం బకాయిలు: రూ. 8,78,732/- (ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** బ్యాంకుకు బకాయి ఉన్న డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, **శ్రీ సి సుభాష్ రావు తండ్రి లేట్ సి రామారావు & శ్రీమతి సి శోభా బాయి భర్త సి సుభాష్ రావు** తనఖాదారు 20-11-2010న బ్యాంకుకు అనుకూలంగా డాక్యుమెంట్స్‌ను అందజేసి సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌ను సృష్టించారు.
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెం.111/A, 111/A/1, 111/A/2, 111/AA/2, 112/AA/2, 112/AA/2, 117/A మరియు 117/AA లోని ప్లాట్ నెం.12 మరియు 13 లలో నిర్మించిన ఆదితి మాన్షన్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని 21-30 చదరపు గజాల విస్తీర్ణమున్న అవిభక్త వాటా భూమి, బిల్టప్ ఏరియా 1000-0 చదరపు అడుగుల నిర్మాణ వైశాల్యంతో ఫ్లాట్ నెం.G-5 & 6 యొక్క సమానమైన తనఖా, **సెక్యూర్డ్ అసెట్స్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం. జి-4, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: 7 అడుగుల కారిడార్
అందువల్ల, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మీరు **రూ. 8,78,732/- (ఎనిమిది లక్షల రూపాయలు డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ముప్పై రెండు మాత్రమే) + వడ్డీ + ఇతర ఛార్జీలు** మీరు అమలు చేసిన రుణ పత్రాల నిబంధనలు మరియు షరతుల ప్రకారం ఒప్పంద రేటు ప్రకారం అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి మరియు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మీ బాధ్యతలను పూర్తిగా తీర్చండి, లేని పక్షంలో, పేర్కొన్న చట్టం కింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి మేము పూనుకుంటాము.
చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, బ్యాంకు అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూరిటీలను డిస్పోజింగ్ లేదా వ్యవహరించడం నుండి మీరు నియంత్రించబడ్డారు/నిరోధించబడ్డారు.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు మీ దృష్టి దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

**మీ విధేయులు**
**అధీకృత అధికారి**

## వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు స్ఫూర్తి దాయకం

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ సెప్టెంబర్ 26 (సాక్ష్యం న్యూస్)

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఖ్ విలేజ్ దోభీఘాట్ లో రజకసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ



బానిస బతుకులకు, వెట్టిచాకిరికి, భూస్వాములు, జమిందారుల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడిన తీరును కొనియాడారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ కలిగిన మహిళ అని, భూస్వాములు జమీందారుల ఇళ్లల్లో బలహీన వర్గాల మహిళలు వెట్టి చాకిరి చేసేవారని ఆ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడారని చెప్పారు. రైతులు తాము పండించిన పంటను జమీందారులు, భూస్వాములు, దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చేదని, దానితో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యేవారని, ఆ దోపిడీకి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని, ఆమె పోరాటపటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చాకలి ఐలమ్మ ప్రాధాన్యతను గుర్తుంచుకుని, భావి తరాలకు వారి ఖ్యాతిని తెలియజేయడం కోసం కోఠి లోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా నామకరణం చేశారని, ఇది చాకలి ఐలమ్మ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని తెలిపారు. జయంతి కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, రజకసంఘం నాయకులు సోమన్న,కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ద్వారానే ఆరోగ్యకరమైన జీవన విధానం

సదాశివపేట సాక్ష్యం న్యూస్:

సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3 మరియు 4 ల మరియు వృక్షశాస్త్ర




విభాగము ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి సరియైన పర్యావరణ పరిస్థితులు అవసరమని,అందుకని ఎప్పుడూ పర్యావరణంలో సమతుల్యతను కాపాడి విషవాయువులు, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు లేకుండా సమాజంలో చూసుకోవలసిన బాధ్యత మన అందరిదని తెలిపినారు. పర్యావరణంలో సమతుల్యతను కాపాడాలంటే చెట్లను నాటి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, భూమిపై జీవరాశి మనుగడకు చెట్లే ప్రధానమని, ఇవి




ప్రమాదకరమైన కార్బన్డక్ డయాక్సైడ్ వంటి విషవాయువులను పీల్చుకొని, జీవరాశి మనుగడకు కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, కొనసాగించగలిగే అభివృద్ధి సాధించాలన్న, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించాలన్న, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని నిర్మించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాక అంటువ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై ప్రక్కవారికి, ప్రజలకు అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్మించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనపై దృష్టిని కేంద్రీకరించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే క్యాన్సర్ వంటి వ్యాధుల పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎస్ విజయ, తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ బ్రదర్స్ అతిపెద్ద 15వ షోరూమ్ వనస్థలిపురంలో శుభారంభం

హైదరాబాద్(సాక్ష్యం):
కుటుంబసమేత షాపింగ్‌లో మొదటి వరసలో ఉండే బ్రాండ్– ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ తమ 15వ షోరూమ్‌ను హైదరాబాద్‌లో షాపింగ్ ప్రియులు ఎక్కువగా నివసించే వనస్థలిపురం ప్రాంతంలో ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలో ఉన్న బొమ్మిడి ఎల్కెట్ టవర్స్‌లో నేడు అంటే సెప్టెంబర్ 26వ తేదీన శుభారంభం చేసింది. ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల అందాన్నీ, ఆకర్షణనూ ఇనుమడిరపజేస్తూ ఈ వేడుకకు విచ్చేశారు.

ఈ సందర్భంగా నాగచైతన్య – "ఆర్.ఎస్. బ్రదర్స్ పేరు వింటే చాలు– సంప్రదాయం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్లు గుర్తుకు వస్తాయి. ఈ సరికొత్త షోరూమ్ హైదరాబాద్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుంది అని చెప్పటంలో సందేహం లేదు" అన్నారు. అదేవిధంగా షోరూమ్‌లోని విశేషాల గురించి ప్రశంసిస్తూ శోభిత ధూళిపాల – "ఆర్.ఎస్. బ్రదర్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాదు. వేడుకలకు ప్రతిబింబం. పండుగలు మొదలుకుని వివాహాది శుభకార్యాల కలెక్షన్స్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయే అనేక వైవిధ్యభరితమైన



విశేషాలు ఈ షోరూమ్‌లో అడుగడుగునా అలరిస్తాయి! " అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, ఛైర్మన్ అయిన శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ– "సంప్రదాయాలను, ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా మా 15వ షోరూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకారణంగా ఉంది. ఈ ప్రాంతం లోని ప్రతి కుటుంబానికీ ఇది షాపింగ్ గమ్యం అవుతుందని మా గట్టి నమ్మకం" . ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ– "అతి పెద్దదైన మా సరికొత్త షోరూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం ద్వారా షాపింగ్‌లో వైవిధ్యాన్నీ, విలువలనూ మరో స్థాయికి తీసుకు వెళ్లామని చెప్పడానికి ఎంతో ఆనందిస్తున్నాం. ఫెస్టివల్ కలెక్షన్స్ మొదలుకుని వెడ్డింగ్‌వేర్ వరకు వనస్థలిపుర వాసులు కోరుకునె ప్రతి అంశం ఇక్కడ అత్యంత ప్రత్యేక స్థాయిలో లభిస్తుంది " అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, హోల్ టైం డైరెక్టర్ అయిన శ్రీ టి. ప్రసాదరావు మాట్లాడుతూ– "మంచి అభిరుచులు కలిగిన షాపింగ్ ప్రియులు హైదరాబాద్ నగరాన్ని విస్తరింపజేసిన ఈ వనస్థలిపురంలో నెలకొల్పిన మా అతిపెద్ద సరికొత్త షోరూమ్‌కు ఈ




ప్రాంతంలోని కుటుంబాల వారిని సవినయంగా ఆహ్వానిస్తున్నాం. దసరా, దీపావళి మరియు వివాహాది శుభకార్యాల సందర్భంగా మావద్ద చేసే షాపింగ్ మీకు పరిపూర్ణమైన ఆనందాన్నీ, శుభాన్నీ అందించగలదని ఆశిస్తున్నాం. భారతదేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వివిధ ప్రాంతాల పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, మెన్స్, కిడ్స్ డిజైనర్ వేర్స్ మావద్ద సరసమైన ధరలకు లభిస్తాయి" అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ నిర్వాహక బృందం వనస్థలిపురం, ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలోని బొమ్మిడి టవర్స్‌లో శుభారంభం చేసుకున్న తమ అతిపెద్ద 15వ షోరూమ్‌కు కొనుగోలుదారులకు హృదయపూర్వక స్వాగతం పలికింది. వివిధ పర్వదినాలకు, వివాహాది వేడుకలకు తాము ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రీమియర్ కలెక్షన్స్‌ను, లాభదాయక పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబసమేత షాపింగ్ అనుభూతిని సొంతం చేసుకోవాల్సిందిగా కోరింది.

## కూకట్పల్లిలో "మకుటా తరంగాలు"

### కొత్త ప్రాజెక్టును ఆవిష్కరించిన మకుట డెవలపర్స్

### నగరంలో మరో అల్ట్రా లగ్జరీ ప్రాజెక్టు

హైదరాబాద్(సాక్ష్యం):
ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మకుటా డెవలపర్స్ విలాసవంతమైన రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'మకుటా తరంగ' (Makuta Taranga)ను కూకట్పల్లిలో ప్రారంభించబోతుంది. నివాస ప్రాజెక్ట్ గా మాత్రమే కాకుండా నగర వాసులకు ప్రశాంతమైన వాతావరణంలో దీర్ఘకాలిక విలువల మేళవింపుతో రూపుదిద్దుకున్న ఒక ప్రతిష్ఠాత్మక ల్యాండ్మార్కా నిలిచేలా ప్రాజెక్ట్ ఉంటుందని వెల్లడించింది. ఆధునిక నగర జీవనాన్నీ పునర్నిర్వచించే లక్ష్యంతో రూపొందించిన 'తరంగ'లో, విశాలమైన ప్రణాళిక, ప్రశాంత వాతావరణం, ఆధునిక సౌకర్యాలు అన్నీ సమతూకంగా ఉంటాయనీ తెలిపింది. హైదరాబాద్లో అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఒకటైన కూకట్పల్లి ఈ ప్రాజెక్టు ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తోంది. మెట్రో కనెక్టివిటీ, రిటైల్ అవుట్లెట్లు, విద్యా సంస్థలు, ఆధునిక వైద్య సదుపాయాలు అన్నీ ఇక్కడే అందుబాటులో ఉంటాయి. అంతేకాదు సమీపంలో ఉండే చెరువుతో ఇక్కడ నివాసితులకు ప్రశాంతమైన సరస్సు




దృశ్యాలను ఆస్వాదించే ప్రత్యేక అనుభూతి లభిస్తుంది.
ప్రాజెక్ట్ ఆవిష్కరణ సందర్భంగా మకుటా డెవలపర్స్ వ్యవస్థాపకుడు & చైర్మన్ శ్రీ జనార్ధన్ కొంపల్లి మాట్లాడుతూ, "తరంగ మా అతి విలాసవంతమైన ప్రాజెక్టలో అత్యుత్తమమైనది. ఇది కేవలం ఇళ్లు నిర్మించడం మాత్రమే కాదు, హైదరాబాద్ లగ్జరీ మార్కెట్లో కొత్త ప్రమాణాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రారంభించిన మొదటి మూడు నెలల్లోనే సుమారు 100 యూనిట్లు అమ్మబడతాయని మేము భావిస్తున్నాం. రాబోయే ఏడాదిలో మరో రెండు ప్రీమియం ప్రాజెక్టలను ప్రారంభించి, హై–ఎండ్ రెసిడెన్షియల్ మార్కెట్లో మా స్థానాన్ని మరింత బలపరదాలని యోచిస్తున్నాం" అని తెలిపారు.

#### ప్రాజెక్టు విశేషాలు...

తరంగ ప్రాజెక్ట్ 2.8 ఎకరాల విస్తీర్ణంలో, IDL సరస్సు ఎదురుగా, అశోక వన్ మాల్ వెనుక నిర్మించబడుతోంది. రెండు అద్భుతమైన 24 అంతస్తుల టవర్స్లో మొత్తం 250 విలాసవంతమైన నివాస యూనిట్లు ఉంటాయి. వాటిలో సుమారు 80% కార్నర్ యూనిట్లుగా ఉండి, అదనపు వెలుతురుతో, ప్రైవసీని అందిస్తాయి.
ప్రతి ఫ్లాట్లో 10.35 అడుగుల ఎత్తైన సీలింగ్, కార్నర్ యూనిట్లకు ప్రత్యేక ఫోయర్, ఫ్లోర్–టు–సీలింగ్ గ్లాస్ గోడలు ఉంటాయి, వీటివల్ల సహజ కాంతి విరివిగా చేరి, అద్భుతమైన సరస్సు దృశ్యాలను అందిస్తాయి.
స్కైవాక్ బ్రిడ్జ్, ఇన్ఫినిటీ– ఎడ్జ్ పూల్తో కూడిన స్టైలిష్ క్లబ్స్, 25 అడుగుల వెడల్పైన కారిడార్లు ఈ ప్రాజెక్టు ప్రత్యేకతను అందిస్తాయి. GST 2.0 అమలుతో రియల్ ఎస్టేట్ మార్కెట్లో పారదర్శకత,
నమ్మకం పెరుగుతున్న ఈ సమయంలో, 'మకుటా తరంగ' లగ్జరీకి కొత్త




నిర్వచనంగా, సరస్సు తీరాన ప్రశాంత జీవనానికి చిరునామాగా నిలవనుంది.

#### మకుటా డెవలపర్ల గురించి :

2006లో స్థాపించబడిన మకుట డెవలపర్స్ దక్షిణ భారతదేశంలోనే విశ్వసనీయత కలిగి, నాణ్యత ప్రమాణాలకు కట్టుబడి ఉండే రియల్ ఎస్టేట్ సంస్థ. నిర్మాణ రంగంలో వాణిజ్య, నివాస, పారిశ్రామిక ప్రాజెక్టులలో ప్రత్యేకతను కలిగి ఉంది. నాణ్యత కలిగిన నిర్మాణాలు, సకాలంలో డెలివరీ, కస్టమర్–కేంద్రీకృత సేవలకు ప్రసిద్ధి చెందిన మకుట డెవలపర్స్ నిర్మాణ రంగంలో నూతన ఆవిష్కరణ, హ్యాండ్ క్రాఫ్టడ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందు వరుసలో ఉంది. అదే విధంగా సమాజాభివృద్ధిలో నిబద్ధతను చాటుతూ శాశ్వత విలువలను నిర్మిస్తుంది. ఈ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్లు, ఆర్కిటెక్ట్లు, ఇంజనీర్లు మరియు కన్స్ట్రక్టర్లు వంటి నైపుణ్యం కలిగిన నిపుణుల బృందాన్ని ఒకచోట చేర్చింది. ప్రతి ప్రాజెక్ట్ యొక్క నిర్దిష్ట అవసరాలకు వినూత్నమైన నిర్మాణ శైలితో సమర్ధవంతమైన పరిష్కారాలను అందించడంలో విశేషంగా కృషి చేస్తోంది.

#### మకుటా పోర్ట్ఫోలియోలో 'మకుట నిర్వాణ'

హారిజాన్, మై స్పేస్2,వంటి రెసిడెన్షియల్ ప్రాజెక్ట్లు, అలాగే మకుట ప్రైమ్, అరుణ ఆర్కేడ్, మకుట మాల్. శక్తి–దక్షత పచ్చదనం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, హైదరాబాద్ మాదాపూర్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న మకుటా డెవలపర్స్, ఆధునిక నగర జీవనానికి కొత్త నిర్వచనాన్ని అందిస్తోంది. మరిన్ని వివరాల కోసం సందర్శించండి: http://www.makutadevelopers.com

## తార ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

సదాశివపేట, సాక్ష్యం న్యూస్:
సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ 2, 3







మరియు 4 ల ఆధ్వర్యంలో 56వ ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ ఎన్. ఎస్.ఎస్. స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని, మహాత్మా గాంధీ 100వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలనే ఉద్దేశముతో మహాత్మా గాంధీ



కన్న కలలను వాస్తవము చేయడానికి, యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో 1969లో ఎన్ఎస్ఎస్ ని స్థాపించడము జరిగిందని తెలిపినారు. ప్రస్తుతము జాతీయ సేవా పథకం ప్రపంచంలోనే యువతరాన్ని కలిగిన అతి పెద్ద స్వచ్ఛంద సంస్థని, ఎన్.ఎస్.ఎస్. మోటో "నాట్ మీ బట్ యు" అని, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రత్యేక శీతాకాల శిబిరాలు, జాతీయ సమైక్యత శిబిరాల ద్వారా అనేక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డి.అరుణ సంగారెడ్డి జిల్లా టి.బి. కోఆర్డినేటర్ మాట్లాడుతూ టీ.బీ. వ్యాధి గ్రస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యొక్క సహాయము అవసరమని. %దీ% వ్యాధి విస్తరణ, దాని నిర్మూలన విధానాలను వివరించడం



జరిగింది. అనంతరం కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనహోత్సవము మరియు ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ లో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందని తెలిపినారు. దేశ అభివృద్ధి యువత పైననే ఆధారపడి ఉంటుందని, యువతను సామాజిక కార్యకలాపాలలో భాగస్వామ్యం చేస్తే త్వరితాభివృద్ధి సాధ్యమవుతుందని, అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం పొందుతున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, సంగారెడ్డి జిల్లా %దీ% కోఆర్డినేటర్ డి. అరుణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం

సదాశివపేట సాక్ష్యం న్యూస్:

సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్. విభాగాలు 2, 3 మరియు 4 ల ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉద్యమ దీరవనిత చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన తొలి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని తెలిపినారు. తొలి భూ పోరాటానికి, అగ్రకులాలు అణగారిన వెనుకబడిన కులాల మీద చేసే దౌర్జన్యాలకు




వ్యతిరేకంగా పోరాడి ఆధునిక సామాజిక చైతన్యానికి కారణమైన తొలి ధీర వనిత చాకలి ఐలమ్మ. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ లో భూస్వాములకు వ్యతిరేకంగా అనేకమంది భూమికోసం సాయుధ పోరాటాలను నిర్వహించి ప్రాణాలను అర్పించడం జరిగిందని తెలిపినారు. అంటే తెలంగాణ ఉద్యమానికి ఒకరకంగా చాకలి ఐలమ్మ ప్రారంభ పోరాటమే కారణమని చెప్పవచ్చు. చాకలి ఐలమ్మ యొక్క ఆదర్శాలను తీసుకొని నేటి యువతరం ముందుకు కదలవలసిన అవసరం ఉందని, సమాజంలో అసమానతలను తొలగించి నవ సమాజాన్ని నిర్మించే బాధ్యత నేటి యువతరం పైననే ఉన్నదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు డాక్టర్ ఎస్ విజయ, డాక్టర్ శ్రీనివాస్ రావు, వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ జేవియర్ స్కూల్ రైల్వే లైన్ ఆర్‌యుబి దగ్గర వర్షపు నీరు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న పైపులను తొలగించిన రైల్వే సిబ్బంది



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 26 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ ఆదర్శనగర్ జేవియర్ స్కూల్ సమీపంలోని రైల్వే లైన్ ఆర్‌యుబి వద్ద వర్షపు నీరు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న ఆర్‌సీసీ పైపులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషితో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తొలగించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో సమస్యను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఆర్‌సీసీ పైపులను తొలగించాలని సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం ను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఫలితంగా ఆర్‌యుబి కింద అడ్డుగా ఉన్న పైపులు తొలగించబడడంతో నీటి ప్రవాహం సులభంగా సాగేందుకు మార్గం సుగమమైంది. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు జరుగుతున్న పైపులైన్ తొలగింపు పనులను దగ్గర ఉండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, ఫ్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 26( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ షైక్ ఫయాజ్.. నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆధ్వర్యంలో అంగన్వాడి సిడిపిఓ సుజాత అంగన్వాడి టీచర్లతో కలిసి సబ్ కలెక్టర్ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు అంగన్వాడి టీచర్లతో కలెక్టర్ ఉమా హారతి బతుకమ్మ ఆటలు ఆడి అందరికీ సంతోషాన్ని కలిగించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత తాసిల్దార్ హసీనా ఏ సి డి పి ఓ సుశీల సూపర్వైజర్లు జమున సుజాత ప్రమీల మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న టిఎంసి అనిత జ్యోతి నాగలక్ష్మి సీసీ వాజీ సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తాసిల్దార్ సిబ్బంది పలువురు పాల్గొని బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించుకున్నారు.

## సదాశివపేట పట్టణంలో సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహేందర్ చారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు





**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహేందర్ చారి ఆధ్వర్యంలోఎంగిలి పులా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కళాశాల చేర్మన్ ఠాకూర్ హరిసింగ్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు పవిత్రంగా భావించే పూల పండుగను బతుకమ్మ పండుగ అని పువ్వులను కూడా దైవంతో కొలిచే ఏకైక పండగ బతుకమ్మ పండగని పిలుచుకుంటారని ఈ తొమ్మిది రోజులు ఎంత ఆనందంతో బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడి అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం: మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి

– మరిపెడ శివాలయంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్26 (సాక్ష్యంన్యూస్)** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి అన్నారు. దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ శివాలయంలో కమిటీ ఆధ్వర్యంలో గంధసిరి లింగమూర్తి, ఉపేంద్ర లు దాతలుగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉ ందన్నారు. ప్రశాంత వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ అర్చకులు పాకాల సంతోష్ శర్మ మాట్లాడుతూ శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భక్తులు భారీ వచ్చి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శరత్ చంద్ర, గంట్ల మహిపాల్ రెడ్డి, ఉప్పల సతీష్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, రేఖ రమేష్, గుండగాని నరేష్, సుందర్,రమేష్, హరీష్, స్టాలిన్, మహేష్, చంద్రయ్య, చరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### లస్కర్ జిల్లా సాధన సమితి జిల్లా మహిళ

## అధ్యక్షురాలిగా ముత్యాల గీత దయాకర్ నియామకం



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)** లాలపేట లో జరిగిన కార్యక్రమంలో లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ముత్యాల గీతా దయాకర్ ను నియమించారు. ఈ సందర్భంగా ముత్యాల గీతా మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వ హిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సాధం బాలరాజ్ యాదవ్, శైలందర్, సునీల్, సుజాత, సుగుణ, శోభ,రేఖ, నాగేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్,మల్లికార్జున్, పొన్నాల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సరైన పోషకహారంతో క్షయ అంతం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.26 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రాస్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో 52 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకాహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. విరజిత అధ్యక్షతన జరిగిన సమావేశం లోజిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. నెహ్రూ నాయక్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే టీబీ ని జయించవచ్చని అని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమం తప్పని మందుల తో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం అందించటం లో ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ విజయ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి, ట్రేసురర్ వెంకట్ రెడ్డి సభ్యులు వెంకన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి, హెల్త్ ఆఫీసర్ గౌస్, అనిల్, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

### నాచారం కార్తికేయ నగర్

## ఘనంగా అమ్మవారికి కుంకుమార్చన





**ఉప్పల్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)....** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాచారం కార్తికేయ నగర్ లో బిజెపి జిల్లా నాయకులు మల్లెల నర్సింగ్ రావు, మల్లెల రేణుక దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన తోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను కన్నుల పండుగ నిర్వహించారు. పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మీసాల కళ్యాణి తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ రమణ టిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్



**ఉప్పల్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)..** చాకలి ఐలమ్మ నిస్సహాయుల పక్షాన నిలబడి సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేశారని ఆమె త్యాగాలు, పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలంగాణ రైతాంగ ఉద్యమంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్సీ ఎల్. రమణ కొనియాడారు. తెలంగాణ భవన్లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధ%శీ% నాగేశ్వరరావు, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, మధుకర్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిగా అలరించిన వాసవి మాత



**కోదాడ సెప్టెంబర్ 26 (సాక్ష్యం)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం స్థానిక కోదండ రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శుక్రవారం మహాలక్ష్మి రూపంలో భక్తులను అలరించారు. ప్రాత కాలం నుండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 300 మందికి పైగా మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన తవిడిశెట్టి నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతుల సౌజన్యంతో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు ఓరుగంటి ప్రభాకర్లు ప్రారంభించారు. సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు చండీ హెూమ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకట్ నారాయణ, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గరిన శ్రీధర్, హుస్సేన్ రావు, యాద సుధాకర్, వంగవీటి గోపి, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి కుంకుమ పూజలు



**కోదాడ సెప్టెంబర్ 26 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. పురోహితుడు సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయిబాబా ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, రంగారావు, శరభయ్య, ముంద్రా రమేశ్, సుబ్బారావు, బాబురావు, మురళి, నల్లపాటి ఆదినారాయణ పాల్గొన్నారు.



## టీం శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి శ్రేణులు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)...** టీమ్ శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ శాంతినగర్. ఆర్గనైజర్ యశ్వంత్ కుమార్, సాత్విక్, తునుకోజు శ్రీనివాస్ చారి ఇంటివద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంను తునుకోజు శ్రీనివాస్ చారి బీజేపీ నాయకులు నాయకులు బీజేపీ తార్నాక డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు మల్లికంటి వీరన్న, బిక్షపతి యాదవ్ తదితరులు దర్శించి అమ్మ వారి దీవెనలు పొందారు.

### గ్రూప్ వన్ రీ ఎగ్జామినేషన్ చేయాలని లక్ష సంతకాల

## సేకరణ చేసి మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన శీను నాయక్



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)...** తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్నను బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగ బాలు, కడారి స్వామి తదితరులతో కలిసి గ్రూప్ 1 రీ ఎగ్జామినేషన్ కోసం చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వివరించడం జరిగింది. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు వ్యవహరిస్తున్న తీరును రామన్నకు తెలియజేయడం జరిగింది. రామన్న మాట్లాడుతూ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అభినందించడం తోపాటు పోలీసుల వైఖరిని ఖండించడం జరిగింది.

### విజయవంతంగా

## శ్రీ ప్రగతి గ్రూప్స్ సమావేశం



**కోదాడ సెప్టెంబర్ 26 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలో శుక్రవారం శ్రీ ప్రగతి గ్రూప్స్ బిజినెస్ మీట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండి .యం.లక్ష్మణ్, మార్కెటింగ్ సీనియర్ హెడ్ సత్తిరెడ్డి మాట్లాడుతూ శ్రీ ప్రగతి గ్రూప్స్ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశంపై చర్చించారు. మార్కెటింగ్ హెడ్ నాగేంద్ర, రమేష్, మార్కెటింగ్ టీమ్ నందలాల్, కృష్ణ, రాజేశ్వర్ రావు, సురేష్,రాజు నాయక్,రవి నాయక్ మొదలైనవారు పాల్గొన్నారు.

## దివీస్ సేవలు అభినందనీయం: కుంభం




**వలిగొండ/ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** దివిస్ కంపెనీవారు ఈ ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజనిజంతో ఏర్పాటుచేసిన 14 లక్షల 13 వేల రూపాయల విలువగల రెండు వాటర్ ఫిల్టర్ల ను శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు, వాకిటి పద్మా అనంతరెడ్డి, బడుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, చేగూరి మల్లేశం, గుర్రం లక్మా రెడ్డి, కందాల రామకృష్ణా రెడ్డి, భాతరాజు ఉమా బాల్ నర్సింహా, బత్తిని సహదేవ, కాసుల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**హైదరాబాద్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని దళిత సంఘం అంబెడ్కర్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 130వ జయంతి దళిత సంఘం అంబేద్కర్ సంఘం కార్యవర్గ సభ్యులు శు క్రవారం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూస్వాములకు వ్యతిరేకంగా దేశముఖలతో విరోచకంగా పోరాడిన సాయిధర పోరాట యోధురాలు భూమికోసం ముక్తి కోసం ఆ మహనీయులసి పోరాటం త్యాగం మరువలేనిదని నిజమైన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ అధ్యక్షులు ఎం రాజారాం ఉపాధ్యక్షులు యం గంగాధర్ దశరథ్ మరియు ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం

**స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో**
**మాజీసీఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా**
**మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం**

అమరావతి,సెప్టెంబర్26(సాక్షం): అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చున్నాడని అవమానించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు. మండలిలో ఇదే అంశంపై ప్రశ్నిస్తే సమాధానం లేదు. నిన్న అసెంబ్లీ సముదాయంలో ఒక బిల్డింగ్ ప్రారంబించారు. ఆ శిలాఫలకాల మీద వాళ్లకు సంబంధించిన ముఖ్యుల పేర్లు వేయించారు, ఎక్కడా చైర్మన్ పేరు లేదు. వీరికి రాజ్యాంగ వ్యవస్థల మీద గౌరవం లేదు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు లోక్ సభ స్పీకర్ వచ్చారు. ఆ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, కౌన్సిల్ డిప్యూటీ- స్పీకర్ లకు ఆహ్వానించారు. కనీసం సంప్రదాయం ప్రకారం అయినా గౌరవించాలి. జీవో 59 ప్రకారం మండలి చైర్మన్ ను ఆహ్వానించాలి. ప్రయారిటీ- ఆఫ్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తున్నారు. ఇది జేబు సంస్థా లేక టీ-డీపీ ఆఫీసా. అసెంబ్లీని రాజకీయాలకు వాడుకోవటాన్ని ఖండిస్తున్నాం. సభ్యులకు పెట్టిన క్రీడా పోటీ-ల్లో కూడా చైర్మన్ ను గౌరవించలేదు. దీనికి ఎవరు బాధ్యులు అని సీఎం సమాధానం చెప్పాలి. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. దేవాలయం లాంటి ప్రాంగణాన్ని కాపాడుకోవాలి. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు నిరసనలు కొనసాగుతాయని బొత్సహెచ్చరించారు.



## చరంజీవిని తిడితే పవన్ స్పందించరా

**జనసేన కూడా ఎందుకు మౌనం వహించింది**
**బాలకృష్ణ వ్యాఖ్యలను సరీయస్‌గా తీసుకోలేదా**
**వైకాపా నేత, మాజీమంతరి జోగి రమేశ్ విమర్శలు**

విజయవాడ,సెప్టెంబర్26(సాక్షం): చిరంజీవిని బాలకృష్ణ అసెంబ్లీలో తిడితే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదని మాజీమంత్రి జోగి రమేశ్ అన్నారు. పవన్ సినిమాల్లోనూ, రాజకీయంగా ఎదగటానికి చిరంజీవే కారణం. మరి అలాంటి చిరంజీవిని తిడితే పవన్, జనసేన ఎందుకు స్పందించలేదన్నారు. . చిరంజీవిపై ఏమాత్రం అభిమానం ఉన్నా వెంటనే పవన్ కళ్యాణ్ స్పందించాలి. జగన్ సినిమా వాళ్లను ఎంత గౌరవించారో ఆరోజు వచ్చిన ఆ సినీ ప్రముఖులనే అడగాలని జోగి రమేష్ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియా యాక్టివిస్టు సవీంద్రారెడ్డి అక్రమ అరెస్ట్ కేసు సీబీఐకి అప్పగించటం శుభపరిణామం అని వైసీపీ మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల గొంతు నులుమే సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు అని.. లీగల్‌గా, టెక్నికల్‌గా తప్పులు చేయటంలో చంద్రబాబు నేర్పరి అని విమర్శించారు. నేరాలు చేసి ఎలా తప్పించుకోవాలో కూటమి నేతలకు చంద్రబాబు నేర్పుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో వైఎస్ జగన్ నామస్మరణే తప్ప.. మరేమీ కనపడటం లేదని మండిపడ్డారు. ప్రజల మేలు కోసం అసెంబ్లీలో ఎలాంటి చర్చా జరగటం లేదని జోగి రమేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రజల గొంతు నులుముతున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. చేతగాని, చవట, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుదని మండిపడ్డారు. 16 నెలల తన పాలనపై చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడతారనుకున్నాం కానీ మోసం చేసినప్పుడు దొరక్కుండా లీగల్‌గా, టెక్నికల్‌గా ఎలా తప్పించుకోవాలో వివరించారు. తన దగ్గర ఉన్న ఈ విద్యని కూటమి సభ్యులకు వివరించారు. స్కిల్ స్కాంలో దోపిడీ చేసి అరెస్టు అయి బెయిల్ మీద ఉన్న వ్యక్తి చంద్రబాబు. ఓటుకు నోటు కేసులో రికార్డులతో సహా దొరికిన దొంగ చంద్రబాబు. కానీ లీగల్‌గా, -టె-క్నికల్‌గా తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. అచ్చెన్నాయుడు ఈఎస్ఐ స్కాంలో దొరికితే ఆయన్ను అరెస్టు చేయటం తప్పా?. చింతమనేని ప్రభాకర్ జనాన్ని పీడిస్తుంటే అరెస్టు చేస్తే తప్పా?. అంగళ్లు ఘర్షణకు చంద్రబాబే కారణం. పోలీసులు పర్మిషన్ ఇచ్చిన మార్గంలో కాకుండా వేరే దారిలో వెళ్ళి ఘర్షణకు దిగారు. ఒక కానిస్టేబుల్ కళ్ళు పోవటానికి కారణమయ్యాడు. ఇవన్నీ వదిలేసి అసెంబ్లీలో ఇంకా జగన్ గారిని దూషించటమే పనిగా పెట్టు-కున్నారు. రైతులకు యూరియా దొరక్క ఇబ్బంది పడుతున్నారని సోషల్ మీడియాలో పోస్టు పెడితే అరెస్టు చేస్తారా?' అని జోగి రమేష్ ప్రశ్నించారు. 'ప్రజా సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి వైఎస్ జగన్. తప్పులు చేస్తున్న చంద్రబాబును ప్రశ్నించటం తప్పా?. మెడికల్ కాలేజీల ప్రయివేటీ-కరణపై ప్రశ్నిస్తే కేసులు పెట్టారు. ఇదేనా భావప్రకటన స్వేచ్ఛకు ఇచ్చే గౌరవం?. చేతగాని, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుది. మమ్మల్ని అణచి వేయాలనుకుంటే అది సాధ్యం కాదు. ఏం చేసినా మా నిర్ణయాన్ని నిర్భయంగా ప్రకటిస్తాం. జగన్ కుటుంబాన్ని ఎంత నీచంగా ట్రోల్స్ చేసినా దిగమింగుకున్నాం. ఆ ట్రోల్స్‌పై కూటమి ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు?. ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని జనం చంద్రబాబుని ప్రశ్నిస్తున్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, ఆసరా, 20 లక్షల ఉద్యోగాలు, యాభై ఏళ్లకే పెన్షన్లు ఏవీ? ఎప్పుడు ఇస్తారని నిలదీసారు.

# సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు

**వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు**

**బ్రహ్మతో తొలిగా ఉత్సవాలు మొదలైనట్లు ఆచారం**

**మాడవీధుల్లో కనువిందు చేయనున్న వాహనసేవలు**

**రోజుకో సేవలో విహరించనున్న స్వామివారు**

**చక్రస్నానంతో ముగియనున్న ఉత్సవాలు**

తిరుమల,సెప్టెంబర్26(సాక్షం): శ్రీరీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహవాహనంపై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమలేశుని ఆలయంలో నిత్యకళ్యాణం-పచ్చతోరణంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈ నెల 23నుంచి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగబోతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాన్ని సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడే జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించిన ఉత్సవాలు కావటంతో, ఇవి 'బ్రహ్మోత్సవాలు' అయ్యాయని అంటారు. మరో వ్యాఖ్యానం ప్రకారమైతే- నవాహ్నిక దీక్షతో, నవబ్రహ్మలు తొమ్మిది రోజులు జరిపించే ఉత్సవాలు కాబట్టి ఇవి 'బ్రహ్మోత్సవాలు' అని కూడా అంటారు. తిరుమలలో జరిగే మిగిలిన ఉత్సవాలతో పోలిస్తే, ఇవి చాలా పెద్దయెత్తున జరిగేవి కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటారనీ ఇంకొందరి భావన. ఈ ఉత్సవాలన్నీ పరబ్రహ్మస్వరూపుడైన శ్రీవారికి చేసే గొప్ప ఉత్సవాలు కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటున్నారని మరికొందరి భావన. బ్రహ్మోత్సవాలు తొలిరోజున జరిగే 'ధ్వజారోహణం'తో మొదలవుతాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం స్వామివారికి సుప్రభాత, తోమాలసేవలు జరిగాక శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి ఏకాంతంగా తిరుమంజన ప్రక్రియ చేసి, నైవేద్యం సమర్పిస్తారు. ఆలయసన్నిధిలోని ధ్వజస్తంభంమీద పతాకావిష్కరణ చేస్తారు. స్వామివారి వాహనం గరుడుడు కాబట్టి, ఒక కొత్త వస్త్రంమీద గరుడుడి బొమ్మ చిత్రీకరించి సిద్ధంగా ఉంచుతారు. దీన్ని 'గరుడధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేస్తారు. గరుడధ్వజపటాన్ని ఊరేగించి, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, ఉత్సవ మూర్తులైన భోగ శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవిల సమక్షంలో- గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి పైకి చేరుస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే- సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాల



ఆహ్వానపత్రం. అష్టదిక్పాలకులు, భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వగణాలకూ ఇదే ఆహ్వానం. ఈ ఆహ్వానం అంది విచ్చేసిన దేవ, రాక్షసగణాలకు, వారివారి నిర్ణీత స్థలాలను కేటాయించి, పద్ధతి ప్రకారం, వారి నియమాల ప్రకారం నైవేద్యం రూపంలో బలిని సమర్పిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతాయి. ధ్వజారోహణం తర్వాత, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామిని పుష్పమాలాలంకృతుల్ని చేసి, వాహన మంటపంలో ఉన్న పెద్ద శేష వాహనంపై ఊరేగిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను రంగనాయక మంటపంలో విశ్రమింపజేస్తారు. స్వామి శేషతల్పశాయి. ఆయన కొలువున్న కొండ- శేషాద్రి. అందుకే ఏడు తలలున్న పెద్ద శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైనదిగా పరిగణిస్తారు. మొదట్లో ఈ పెద్ద శేషవాహనాన్ని తొమ్మిదోరోజు ఉదయంపూటనే ఊరేగింపునకు వినియోగించేవారు. పెద్ద శేషవాహనాన్ని ఆదిశేషుడికి ప్రతీకగా భావిస్తే, చిన్న శేషవాహనాన్ని 'వాసుకి'కి ప్రతీకగా పరిగణించటం కద్దు. రోజూ సాయంత్రం వేళలో స్వామివారిని హంస వాహనంమీద వూరేగిస్తారు. ఈ హంసవాహనం మీద స్వామి, విద్యాలక్ష్మిగా వూరేగటం విశేషం. మూడోరోజు ఉదయం శ్రీవారికి సింహ వాహనసేవ జరుగుతుంది. ఆ సమయంలో స్వామివారు వజ్రఖచిత కిరీటంతో, సకల ఆభరణాలతో అలంకృతమయి ఉంటారు. జంతుజాలానికి రాజైన సింహాన్ని మృగత్వానికి ప్రతీకగా భావిస్తారు. ప్రతిమనిషి తనలోని మృగత్వాన్ని సంపూర్ణంగా అణచి ఉంచాలనీ తలపైన ఆదిదేవుడిని ధరించాలనీ చెప్పే ప్రతీకగా ఈ సింహవాహనంపై స్వామివారు ఊరేగుతారని భక్తులు భావిస్తారు. ఆరోజు రాత్రి స్వామివారు తన ఉభయ దేవేరులతో కలిసి, అచ్చమైన భోగశ్రీనివాసునిగా ముత్యాలపందిరి వాహనంపై తిరువీధులలో ఊరేగుతారు. నాలుగోరోజు ఉదయం, స్వామివారు తన కల్పవృక్ష వాహనంలో భక్తులకు దర్శనం ఇస్తారు. కామితార్థ ప్రదాయినిగా కల్పవృక్షానికి మన పురాణ, ఇతిహాసాలలో ఓ విశిష్ట స్థానం ఉంది. ఆ కల్పవృక్షాన్ని సైతం తన వాహనం చేసుకోగలిగిన శ్రీవారు భక్తుల కొంగు బంగారమన్నది వేరుగా చెప్పేదేముంది! ఆరోజు సాయంత్రం, సర్వభూపాల వాహనంమీద స్వామివారి వూరేగింపు, భక్తులకు కనులవిందుగా సాగుతుంది. బ్రహ్మోత్సవాలలో అయిదోరోజున, స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ అవతార వూరేగింపు విధానానికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన అన్ని వాహనసేవలూ స్వామివారి ఆలయంలోని వాహన మండపంలో ఆరంభమైతే, మోహినీ అవతార వూరేగింపు శ్రీవారి ఆలయంనుంచే పల్లకీపై ఆరంభమవుతుంది. మోహినీ అవతారంలో ఉన్న స్వామి వజ్రాలు, రత్నాలు పొదిగిన హారాన్ని ధరించి, తన కుడిచేతితో చిలుకను పట్టుకొని ఉంటారు. ఈ హారాన్నీ, చిలుకనూ స్వామివారి భక్తురాలైన శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ (గోదాదేవి) నుంచి తెచ్చినట్లుగా చెప్తారు. స్వామివారి ప్రధాన వాహనం గరుడుడు. అయిదోరోజు రాత్రి జరిగే ఈ సేవకు ఒక ప్రత్యేకత ఉంది. ఏడాదిలో అన్నిరోజులూ ధ్రువబేరానికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ మాలలను గరుడవాహన సేవ రోజున మాత్రం ఉత్సవమూర్తి మలయప్పస్వామికి అలంకరింపజేస్తారు. అలాగే ఈరోజునే, శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రి సమర్పించే నూతన వస్త్రాలను స్వామివారు స్వీకరిస్తారు. గరుడ వాహనసేవలో స్వామి సరసన దేవేరులు ఉండరు. ఆరోజు ఉదయం, హనుమద్వాహనసేవ జరుగుతుంది. హనుమంతుడు, శ్రీరాముని నమ్మినబంటు. త్రేతాయుగంలో తనకు అపార సేవలందించిన ఆ భక్తుడిని తాను మర్చిపోలే దంటూ, ఆ బంటుకు మళ్ళీ తన సేవాభాగ్యం కలిగించే దివ్య దృశ్యం ఇది. తాను సైతం ఆ మహావిష్ణువు స్వరూపమేనని భక్తులకు స్వామి తెలియజేసే మధుర సన్నివేశమది. ఆరో రోజు రాత్రివేళలో- స్వామివారు గజ వాహనం మీద తిరువీధులలో మెరిసి భక్తులను మురిపిస్తారు. శ్రీమద్భాగవతంలోని గజేంద్రమోక్ష ఘట్టాన్ని తలపింపజేస్తూ సాగే వూరేగింపు ఇది. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకోవటానికి తానెప్పుడూ సిద్ధమేననీ అలనాడు 'సిరికింజెప్పక, శంఖుచక్ర యుగమున్ చేదోయి సంధింపక' వచ్చినా, నేడు భక్తజనుల మొరల్ని వినేందుకు సర్వాలంకారభూషితుడనై వస్తున్నాననీ విశదపరిచే ఘట్టం- ఏడోరోజు ఉదయం- మలయప్పస్వామి సూర్యప్రభ వాహనంలో ఊరేగుతారు. అదేరోజు సాయంత్రం చందప్రభ వాహనంమీద స్వామి రావటంతో, దివారాత్రాలకు తానే అధినేతనని ప్రకటించినట్లు భక్తులు భావిస్తారు. చందప్రభ వాహనంమీద వచ్చే స్వామి, చందప్రభలకు ప్రతీకలైన తెలుపు వస్త్రాలు, తెల్లని పుష్పాలు, మాలలు ధరించటం విశేషం. ఎనిమిదోరోజు జరిగే రథోత్సవానికి హాజరయ్యేంత భక్తజనం మరేరోజునా కానరారు. భక్తులు ప్రత్యక్షంగా పాలుపంచుకోగలిగే స్వామివారి వాహన సేవ అదే మరి. ఇక రథం విషయానికొస్తే... దానికి సారథి దారుకుడు. సైబ్యం, సుగ్రీవం, మేఘపుష్పం, వాలహకం రథానికి పూన్చిన గుర్రాలు. సకల దేవతా మూర్తులతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆ రథాన్ని అధిరోహించిన మలయప్పస్వామి తిరు వీధుల్లో ఊరేగి భక్తులను పరవశింపజేస్తారు. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన తొమ్మిదోనాడు, స్వామివారికి చక్రత్తాళ్వార్ రూపంలో చక్రస్నానం చేయిస్తారు. ముందుగా వరాహస్వామి ఆలయ ఆవరణలో శ్రీదేవి, భూదేవితో సహా అభిషేకసేవలు జరిపిస్తారు. ఆ తర్వాత సుదర్శన చక్రానికి స్వామి పుష్కరిణిలో పుణ్యస్నానం చేయిస్తారు. ఇదే 'చక్రస్నాన ఉత్సవం'.



చక్రస్నానం జరిగే సమయంలో స్వామి పుష్కరిణిలో స్నానాలు చేస్తే పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. చక్రస్నానాలు అయిన తర్వాత ఆరోజు సాయంత్రం శ్రీవారి ఆలయ ధ్వజ స్తంభం మీద ఆరోహణ చేసిన గరుడ పతాకాన్ని అవరోహణం చేస్తారు. ఈ అవరోహణంతో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సకల దేవతలకూ వీడ్కోలు పలికినట్లే. బ్రహ్మోత్సవాలు సైతం మంగళపూర్వకంగా పరిసమాప్తి చెందినట్లు లెక్క. మళ్ళీ బ్రహ్మోత్సవాలు సరిగ్గా సంవత్సరం తర్వాతే జరుగుతాయి.

# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే

అమరావతి,సెప్టెంబర్26(సాక్షం): కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినల్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని



కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశముంది. రైల్వేలో హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలపై దృష్టి సారించాం. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలి. లాజిస్టిక్స్‌పై రూ.2.5లక్షల కోట్లు- ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న అనేక కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం అని అన్నారు..

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి




**కోదాడ సెప్టెంబర్ 26 ( సాక్ష్యం)** విద్య, వైద్యం,సాగునీరు, రోడ్లు లాంటి మౌలిక వసతులు ప్రజలకు కల్పించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం చిలుకూరు మండల కేంద్రం లో చిలుకూరు క్రాస్ రోడ్ నుండి జెర్రిపోతుల గూడెం కు 11 కి. మీ దూరాన్ని 24 కోట్ల రూపాయలతో నిర్మించిన డబల్ రోడ్డు ను ఎమ్మెల్యేతో పద్మావతి రెడ్డి కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్ %ు% బి ఈఈ సీతారామయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి: ఎమ్మెల్యే



**వలిగొండ/ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** వీరనారి, తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడుతూ ఐలమ్మ బహుజనుల ఐక్యత కోసం చేసిన పోరాటాలు మరువలేనివని, భూమి కోసం, భుక్తి కోసం బదుగు, బలహీన వర్గాల భూ హక్కుల కోసం ఎనలేని పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ అని, ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు, మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ లు బదుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, చేగూరి మల్లేశం, గుర్రం లక్ష్మా రెడ్డి, కందాల రామకృష్ణా రెడ్డి, భాతరాజు ఉమా బాల్ నర్సింహా, బత్తిని సహదేవ కాసుల వెంకన్న, కంకల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తా



**వలిగొండ/ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు అంబాల నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జాలుకాల్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షునిగా సామ సుమన్ రెడ్డి, యూత్ అధ్యక్షునిగా మారోజు నాగరాజు, కార్యదర్శిగా గడిగా వెంకటేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ చాంద్ పాషా, కార్యవర్గ సభ్యులుగా సిర్పంగి దానయ్య, కల్లెం యాదగిరి, దీపక్ రెడ్డి, మద్దెల రాజు, అంబాల నరేష్ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి నూతన అధ్యక్షుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, బత్తిని సహదేవ, కాసుల వెంకన్న, జాలుకాలువ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం

- కరెన్సీ నోట్లతో అలంకరణ

**చిట్యాల సెప్టెంబర్ 26(సాక్ష్యం)** చిట్యాల కనకదుర్గమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాలక్ష్మిదేవిగా, గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేసి మహిళలు విశేషంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుర్ర విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**చిట్యాల సెప్టెంబర్ 26(సాక్ష్యం)** చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో ఉరుమడ్ల గ్రామంలో కోనేటి యాదగిరి, పెద్ద కాపర్తిలో కందిమల్ల శిశుపాల్ రెడ్డి,సిపిఎం కార్యాలయంలో జిట్టా సరోజ చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన లో దొరలు,భూ స్వాములు,దేశ్ ముఖ్ ల అరాచకాలను ఎదిరించిన ఐలమ్మ పోరాట పటిమను మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నూజహత్,సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి,పట్టు బుద్ధుడు,నీలకంఠం లింగస్వామి,మర్రి జలంధర్ రెడ్డి,కందగ్ల గౌతంరెడ్డి,జిట్టా నగేష్,అవిశెట్టి శంకరయ్య,శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)....**"ఎల్లప్పుడూ నైతికతతో అప్రమత్తంగా ఉండండి" అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం

దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం "విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2025" కి 3 నెలల ముందస్తు ప్రచారంలో భాగంగా, ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. విజిలెన్స్ బ్రాంచ్ "ఫోర్టిఫై లెక్చర్ సిరీస్" కార్యక్రమంలో భాగంగా ఇది నాలుగవ ఉపన్యాసం. 2025 విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కోసం "సెంట్రల్ విజిలెన్స్ కమిషన్" (సి. వి. సి) ఇచ్చిన అంశం "విజిలెన్స్: మన భాగస్వామ్య బాధ్యత" అనే అంశంపై అవగాహన కల్పించడానికి శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో "ఎల్లప్పుడూ నైతికతతో అప్రమత్తంగా ఉండండి" ("స్టే ఎథికల్లీ విజిలెంట్ ఆల్వేస్ (సేవా)") అనే అంశంపై ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ అంశం పై ప్రముఖ కార్పొరేట్ కోచ్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ హిమాన్షు విష్ణోయ్ ఉపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ చేతనా నంద్ సింగ్, దక్షిణ మధ్య రైల్వే లోని ప్రధాన విభాగాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఉపన్యాసం సందర్భంగా వ్యక్తిగత, సంస్థాగత విలువలు, నైతికత, సమగ్రత అంశాలపై వివరంగా ప్రస్తావించారు. సంస్థాగత నైతిక అంచనాలను అర్థం చేసుకోవడం, నైతిక ఇబ్బందులు, సందిగ్ధతలను ఎదుర్కోవడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవడానికి అనుసరించాల్సిన సరైనమార్గాలపై చర్చించారు. సంస్థాగత నిర్ణయాలు తీసుకునేటప్పుడు అత్యున్నత సమగ్రత ప్రమాణాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతను సవివరమైన ఉదాహరణలను ఇస్తూ కేస్ స్టడీలతో పాటు చర్చించారు. ప్రజా జీవితంలో అత్యున్నత నైతికత, సమగ్రతను కొనసాగించే అలవాటును పెంపొందించడం ఈ ఉపన్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. పరిపాలన యొక్క ఉత్తమ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడంపై నొక్కి చెప్పబడింది.దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమం కింద పరిశుభ్రత ప్రచారం మరియు "విజిలెన్స్ అవగాహన ప్రచారం" మధ్య భావసారూప్యత మరియు ప్రాముఖ్యతను వివరించారు. ఇటువంటి ప్రచారాల లక్ష్యాలను సాధించడానికి వ్యక్తుల ఆలోచన తమ తమ స్వీయ మనస్సుతో స్వీకరించినప్పుడు ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆయన నొక్కి చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ చేతనా నంద్ సింగ్ సింగ్ తన స్వాగత ప్రసంగంలో ఇటువంటి ప్రచారాల ద్వారా భాగస్వామ్య మరియు నివారణ నిఘా యొక్క ప్రాముఖ్యతపై నొక్కి చెప్పారు. ఏ అంశమైన క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నిర్ణయాలు తీసుకోవాలని మరియు ఫైళ్లలో హేతుబద్ధమైన స్పీకింగ్ ఆర్డర్లు నమోదు చేయాలని ఆయన అధికారులను కోరారు.

## సీఎం పర్యటించిన వరద బాధితులను ఆదుకోరా..



**సదాశివనగర్ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, చెరువులు తెగిపోయి వాటిని పరిశీలించిన సీఎం తమ కష్టాల నుంచి గట్టెక్కిస్తారని ఆశించిన రైతులకు నిరాశ మిగిలిందని సదాశివ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ పడగల రాజేశ్వరరావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు వస్తున్నారని తెలిసి రైతులు ఎంతో సంబరపడ్డారు. తీరా ముఖ్యమంత్రి ఒక రోడ్డును పరిశీలించి వరద బాధితులు ఆదుకుంటామని ప్రకటించి వెళ్లిపోయి మూడు వారాలు గడుస్తున్న మూడు పైసలు కూడా విడుదల చేయకపోవడం పట్ల ప్రజల ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 30 వేల పైచిలుకు ఎకరాల్లో పంట నష్టం జరిగిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందటం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు.ఇదే కాకుండా నాగిరెడ్డిపేట మండలం ఎంకంపల్లి,లింగాల,తాండూర్, ఏర్రారం,జలాల్పూర్, వాడి, చీనూర్ గోపాల్పేట్,బంజారా తండా, లింగంపల్లి ,మాటూర్, మాసంపల్లి, ఆత్మకూర్, సదాశివ నగర్ మండల్ మల్లుపేట్ గ్రామ తదితర గ్రామాల్లో మంజీరా కలవల్లి ఇప్పటికి వరి పొలాలలు నీళ్లలో ఉన్నాయని అయినా పట్టించుకునే నాధుడు లేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నో రోడ్లు బ్రిడ్జిలు కొట్టుకపోయిన ప్రభుత్వం నామమాత్రం మరమ్మతులు తప్ప శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పోల్కంపేట్ గోపాల్పేట్ వద్ద చెరువులు తెగిపోయి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి ఇబ్బంది పడుతున్న ప్రకటనలు తప్ప ప్రభుత్వ సాయం అందించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక్కడి ప్రజల జీవన విధానం అగమ్య గోచరంగా తయారైందని ఆయన ఆరోపించారు. 200 కోట్ల ప్యాకేజీ వస్తుందని చెప్పిన అధికార పార్టీ నాయకులు ఆచరణలో అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథరెడ్డి ,గాంధారి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీ రావు, కాలభైరవ స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు సతీష్ గుప్తా ,జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ ,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలింగం, గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం




**సదాశివనగర్ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఇక్కడ మంచి అవకాశాలున్నాయి వాటిని ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు కూడా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు విద్యార్థుల బాగుకోసం ఇంటివద్ద ఒక్క గంట సమయం కేటాయించి మీ పిల్లలు చదువుతున్నారా లేదా కాలేజీలో సార్లు ఏం చెప్పారు అనే విషయాలను అడిగి తెలుసుకోవాలి. మొబైల్ ఫోన్లకు ఈ రెండు సంవత్సరాలు దూరంగా ఉంచితే విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఇంకా ముందుకు వెళుతుందని తెలియజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణఆదిత్య ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అధ్యాపక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా విద్యార్థుల యొక్క భవిష్యత్తు కొరకు ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి కొంత డబ్బును ఖర్చు చేయడం జరుగుతుంది కాబట్టి విద్యార్థి అభివృద్ధి చెందితే మన ఊరు మన రాష్ట్రం మరింత ముందుకు వెళుతుంది. కాబట్టి ఇంటర్మీడియట్ విద్యలో మంచిగా ఉత్తీర్ణత శాతం సాధిస్తే వారి యొక్క జీవితం బంగారు బాటగా ముందుకు వెళుతుందని కాబట్టి ప్రతి యొక్క తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను సక్రమంగా ప్రతిరోజు కళాశాల పంపిస్తే మేము వారిని ఉత్తీర్ణులు అయ్యే విధంగా కృషి చేస్తూ క్రమశిక్షణ కల్పిస్తూ మరింత భవిష్యత్ తరాలకు ముందు ఉండచ్చని విద్యార్థి యొక్క భవిష్యత్తు తరగతి గది లో నిర్మితమై ఉంటుందని కాబట్టి అందరు తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను సక్రమంగా కళాశాలకు పంపించి కళాశాల అభివృద్ధికి తోడ్పడగలరని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు

- సంచలన తీర్పునిచ్చిన ప్రత్యేక న్యాయస్థానం

**చిట్యాల సెప్టెంబర్ 26(సాక్ష్యం)** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మైనర్ బాలిక 2019లో అత్యాచారానికి గురై అవమానం భరించలేక ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. అత్యాచారానికి పాల్పడ్డ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన కట్టెల సైదులు పై కేసు పలు సెక్షన్ల కింద పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా శుక్రవారం నాడు పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయస్థానం నిందితున్ని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు అలాగే 65 వేల జరిమానా వేసి తీర్పుని ఇవ్వడం జరిగింది.కేసుకు సంబంధించి సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేసి నిందితునికి శిక్షపడేలా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు సిఐలు నరేందర్,శంకర్ రెడ్డి,ఎస్ఐ రాములు, ప్రాసిక్యూషన్ కు సహకరించిన డిఎస్పి కె శివరాంరెడ్డి, నార్కట్పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్,సి డి ఓ యాదయ్య, భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు పి నరేందర్, ఎన్ మల్లికార్జున లను జిల్లా ఎస్పీ శరచంద్ర పవార్ అభినందించారు.

## అవినీతి రహిత ఎన్నికల నిర్వహణ: ఎంపీడీవో

**హైదరాబాద్ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** భిక్షనూరు పట్టణంలోని రైతు వేదికలో శుక్రవారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి మండల కేంద్రంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పకడ్బందీగా వ్యవహరించాలని, ఎటువంటి అవినీతికి, అవకతవకలకు చోటు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ,ఎన్నికల అధ్యక్ష అధికారులకు ఈరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి రూపంలో

## దర్శనమిచ్చిన శాంభవి దేవి



**చిట్యాల సెప్టెంబర్ 26(సాక్ష్యం)** చిట్యాల మండలం నేరడ శాంభవి దేవి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మిదేవిగా, గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారిని ధన కనక వర్షంతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు అనంతరము మహిళలు ఆలయ ప్రధాన అర్చకులు శివకిరణ్ అర్చకత్వంలో ప్రత్యేక పూజలు, విశేషంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.



## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి స్రవంతి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 26 (సాక్ష్యం):** మండలంలోని వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి, అన్నారు. శుక్రవారం స్రవంతి మాట్లాడుతూ మండలంలో గ్రామాలకు ట్రాక్టర్లు నడిపే వ్యవసాయదారులకు సబ్సిడీ పనిముట్లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలి. వీటితోపాటు పాస్ ఫోటో సైజ్ ఫోటో పట్టా పాస్ బుక్ జిరాక్స్, దరఖాస్తు ఫారం తోటి మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న నెల రోజు లోపల ట్రాక్టర్ పనిముట్లు రోటవేటర్, కల్టివేటర్, కేజీ విల్, ఇతర పరికరాలు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

### వీరనారి చాకలి ఐలమ్మ

## చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్‌రాహుల్ రాజ్
- జిల్లాల్లో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు






**మెదక్ 26 సెప్టెంబర్ (సాక్ష్యం):** జిల్లా కేంద్రంలో వెల్కం బోర్డు ఆవరణలో, కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగిన చాకలి ఐలమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి 130 వ జయంతి వేడుకలను మెదక్ వెల్కం బోర్డు , కలెక్టరేట్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. వివిధ రజక సంఘాల నాయకులతో కలిసి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మహనీయుల జయంతులను ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తుందని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మను స్మరించుకున్నామని గుర్తు చేశారు. నిజాం కు, జమీందారులకు, జాగిర్దారులకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల వారి పక్షాన నిలబడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. దానివల్లనే భారత ప్రభుత్వం కొన్ని భూ సంస్కరణలు తెచ్చి భూమి కూడా పంపిణీ చేసిందన్నారు. ఇప్పుడున్న భావితరాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ రజక సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి వీధి లైట్లు అందజేత

- మాజీ సర్పంచ్ కుర్మ శేకులు యాదవ్



**కౌడిపల్లి (సాక్ష్యం): సెప్టెంబర్26** బతుకమ్మ దసరా పండగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్లు లేక చీకటి కమ్ముకోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ శేకులు గ్రామానికి వీధిలైట్లను సొంత డబ్బులతో శుక్రవారం వీధిలైట్లను గ్రామ కార్యదర్శి సలీం గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేకులు కు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు .తెలిపారు ఈ సందర్భంగా కేకులు మాట్లాడుతూ తాను సర్పంచిగా ఉన్న పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. అలాగే నేడు పదవిలో లేకున్నా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వీధి దీపాలు లేక ముందస్తు పండగలను దృష్టిలో ఉంచుకొని వీధిలైట్లను అందజేయడం జరిగిందన్నారు. గ్రామానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ కుమార్, రాజేశ్వరరావు, సత్య గౌడ్, కుర్మ పోచయ్య, శ్రీనివాస్, నర్సింలు, ప్రభాకర్, మహిపాల్, శ్రీశైలం, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం: ఎస్సై మహేష్



**సిర్గాపూర్ సెప్టెంబర్ 26(సాక్ష్యం):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నాడు మాట్లాడుతూ...రానున్న 48 గంటలు భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఎల్లో అలర్ట్. లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 (లేదా) లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్త పాటించాలి. లోతట్టు ప్రాంతాలల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాలల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాక కూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదన్నారు. వాగులు వంకలు బ్రిడ్జలపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదన్నారు. పాడైన పాత (శితిలావస్థ) భవనాల కింద ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదని ఎస్సై మహేష్ అన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**టేక్మాల్ (సాక్ష్యం): సెప్టెంబర్ 26:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో గ్రామ రజక సంఘం అధ్యక్షులు చీలపల్లి గంగయ్య ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు చీలపల్లి రవిశంకర్ మాట్లాడుతూ.. రజాకార్ల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూమికోసం భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నవాబుకు, ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందామే ఇటువంటి ధైర్యశాలి మన తెలంగాణ రాష్ట్రంలో జన్మించడం రాష్ట్రానికి గొప్ప గర్వకారణమని అన్నారు. అనంతరం పండ్లు స్వీట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నర్సప్ప, దూదేకుల షాపోద్దీన్, బేగరి దామోదర్, కంకర భరత్ భూషణ్, గజ్జాడ సంగమేశ్వర్ రెడ్డి, ముద్దపురం వీరప్ప,ఘటంగారి ఈశ్వరప్ప, ఆకుల పాపయ్య, భవాని అంజయ్య ముద్దాపురం రవి, కలాలి నాగరాజు గౌడ్, మంగలి యాదగిరి , జమీర్,అందోల్ హన్మంత్,కంకర మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలకు పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు



**మెదక్ (సాక్ష్యం): 26 సెప్టెంబర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన వినూత్న పథకం "యాత్ర దానం ద్వారా సామాజిక సేవలో పాల్గొనాలని స్వచ్ఛంద సంస్థలకు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఆర్టీసీ డిఎం సురేఖ, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి యాత్ర దానం కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ బస్సు యాత్ర దానం చేయడానికి వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు, కుటుంబాలు, ఎన్ ఆర్ వోలు, వెబ్ జి, ఓ లు, యూత్ ఆర్గనైజేషన్స్, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు స్పాన్సర్ షిప్ చేసి అనాధలకు వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు, పేద వారికి అన్న దానం, వస్త్ర దానం, విద్యా దానం చేస్తూ తమ ' ఉదారతను చాటుతున్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మా బస్సు ద్వారా " యాత్ర దానం" చేయటానికి ఆర్.టి.సి. సంస్థ వారు ఒక వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకంలో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూ పుట్టిన రోజులు, పెళ్ళి రోజులు, ఇతర శుభకార్యాలు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఆర్ టిసి సంస్థ యాత్ర దానం పథకం సహాయ సహకారాలు అందించిన ద్వారా ఎంతో మంది పేదవారికి పుణ్య క్షేత్రాలు పర్యాటక ప్రాంతాలు, విహార విజ్ఞాన యాత్రలు, ఇతర దర్శనీయ స్థలాలు చూపించే మంచి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. యాత్ర దానం చేయవలసిన వారు మీరు ఇవాలనుకున్నా యాత్ర వివరాలను తెలియపరుస్తూ సంస్థకు విరాళం అందజేసినట్లైతే సురక్షితమైన బస్సు సదుపాయాన్ని కల్పించటానికి మెదక్ మరియు నర్సాపూర్ డిపో సిబ్బంది అందుబాటులో ఉంటారని యాత్ర దానం చేయవలసిన వారు వారు మెదక్ డిపోలో నర్సాపూర్ 9959226268, 7780 77 5815, 81422-522-82 డిపోల 9491634420, 9701724155 నంబర్లను సంప్రదించవచ్చు. అని వివరించారు.

## వనదుర్గ మాతా ఆశీస్సులతో మెదక్ జిల్లా సుభిక్షంగా ఉంది

- మెదక్ జిల్లా ప్రజలకు దసరా నవరాత్రి శుభాకాంక్షలు
- తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యం క్షేత్రం ఏడుపాయల
- అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి నిర్వాహకులు, అర్చకులు







**మెదక్ (సాక్ష్యం): సెప్టెంబర్ 26:** ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడిలోనే ఉందని ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు. అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎండోమెంట్ రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సూర్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- సామాజిక సేవకుడు చిక్కుడు స్వామి
- తుక్కాపూర్ గ్రామ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన స్వామి



**తొగుట సెప్టెంబర్ 26 (సాక్ష్యం):**నిత్యం గ్రామంలో పరిశుభ్రతను పాటించడానికి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సామాజిక సేవకుడు చిక్కుడు స్వామి కొనియాడారు. బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం చిక్కుడు స్వామి నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు లేనిదే ప్రజారోగ్యం లేదని, కొవిడ్ సమయంలో సైతం ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజల ఆరోగ్యం కుంటుపడుతుందన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ రోజు వారికి నూతన వస్త్రాలు అందించే అవకాశం కలిగినందుకు సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అనంతరం నూతన వస్త్రాలు అందించిన చిక్కుడు స్వామిని పారిశుధ్య కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ ఉల్లెంగల యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, పరిశుద్ధ కార్మికులు, వాటర్ మెన్, బద్రికంల ప్రభాకర్, లింగాల స్వామి, లింగాల, సాయిలు, లింగాల కనకవ్వ, గ్రామస్థులు బోయిని బాలరాజు, మాష్టి యాదయ్య, ఈడిగే కనకయ్య, మధుసూదన్ రెడ్డి, సి. హెచ్ స్వామి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

- వేట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వీరవనిత
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి భాలేష్ గౌడ్



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సాక్ష్యం)** భూ పోరాటానికి నాంది పలికిన తొలి వీర వనిత ధైర్యశాలి చిట్యాల ఐలమ్మ అని ఈ సమాజం ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలోచాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా వారి విగ్రహానికి బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సుదీర్ఘంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత సామాజిక ఆధునిక పరిమాణాలకు ఐలమ్మ స్ఫూర్తి అని స్త్రీ జాతికి ధైర్యశాలిగా ఐలమ్మ పోరాటం ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ప్రజాస్వామ్యం కోసం సమాన హక్కుల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా బోర్డు మెంబర్ సుంకోజ్ ప్రవీణ్ కుమార్ , శ్రీకాంత్ , బీసీ సెల్ నాయకులు పుట్ట వంశి ,బీజేపీ నాయకులు మల్లు గారి రమణ రెడ్డి , కిష్టమ్మగారి రమేష్ రెడ్డి , తొగుట రవీందర్ ,గాజుల భాస్కర్ , పెంటం కిషన్ ,పెద్ది నవీన్,బెల్లె సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ

## పోరాట స్ఫూర్తికి ప్రతీక



**సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (సాక్ష్యం):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె వీరత్వం ప్రపంచానికి తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని పరిచయం చేసింది. ఈ జయంతి సందర్భంగా ఆమెకు మన ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ త్యాగాలు ఎనలేనివి



**సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (సాక్ష్యం):** మహిళలు, వెనకబడిన వర్గాల వారు సమాన హక్కులు పొందడంలో చాకలి ఐలమ్మ త్యాగాలు ముద్రవేశాయని జిల్లా కలెక్టర్ హైమవతి అన్నారు . వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని వేములవాడ కమాన్ సిరిసిల్ల రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె పోరాటం మనలో ప్రతి ఒక్కరిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్స్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, రజక కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 సాక్ష్యం న్యూస్
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎం



ఎల్లంపేట గ్రామ జనరల్ బాడీ సమావేశం అల్వాల పురుషోత్తం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ఎల్లంపేట గ్రామంలో ఏప్రిల్ మాసంలో చేసిన ఉపాధి కూలీలకు రెండు వారాల నుండి నాలుగు వారాల డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది కాలయాపన చేస్తుందని పనులు చేసి ఐదు నెలలు దాటిన కూలీలకు డబ్బులు చెల్లించ కుండా కూలీలను అవస్థల గురిచేస్తుందని వారన్నారు అదేవిధంగా మరిపెడ మండల వ్యాప్తంగా వేల సంఖ్యలో కూలీలకు లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు నిలిచిపోయాయని వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉపాధి కూలీలు సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను వీధిలైట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న శాఖ కార్యదర్శి తాడూరు వీరేంకులు సిపిఎం గ్రామ నాయకులు, అల్వాల పురుషోత్తం, చినబోయిన లాలయ్య, అలవాల కొమరయ్య, తాడూరి యాకయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము నకు యస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు పొడగింపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్. 26 (సాక్ష్యం న్యూస్)
2024-25 వ, విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న ' అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము" ద్వారా షెడ్యుల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు. యస్.ఎ. యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు తేది: 19-11-2025 వ వరకు గడువు పొడగించడం జరిగిందని అన్నారు. ఈ గడువు లోగా ధరఖాస్తు చేసుకోవాలని, మరియు ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని తెలిపారు.



అభ్యర్థులు:- తెలంగాణకు చెందిన యస్సీ కులమునకు చెందినవారై ఉండాలని, సం. ఆదాయము 5.00 లక్షలకు మించే కుండ ఉండాలని. పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో మొదటి మార్కులు వచ్చి ఉండాలని అర్హత కలిగి ఉండాలని పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలని విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని అన్నారు. కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో www.telangana.epass.cgg.gov.in లో నిర్దిష్ట మైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ పాసు వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

# బంగారు బాల్యం "మా ..? " కంగారు బాల్యం మా..?

**ప్రకాశంజిల్లాలో బంగారు బాల్యం " అట్టర్ ప్లాప్ "..?**

**అనధికార వ్యక్తులకు కలెక్టరేట్ కార్యాలయంలో కుర్చీనా..?**

**స్వచ్ఛంద సంస్థల ముసుగుల్లో కొందరు దోపిడీ దొంగలు హల్ చల్..?**

**మరికొందరు ముసుగు దొంగలు చంద్రబాబు మా చుట్టమంటూ కలెక్టరేట్లో పైరవీలు..?**

**గతంలో ఎన్నిసార్లు పలువురు ఎన్జీవోలు తెలిపిన.. పట్టించుకోని మాజీ ప్రకాశం కలెక్టర్..?**

**బంగారు బాల్యం పరిపాలనలో చిత్తశుద్ధి లేక ఒంటరిపాలైంది..?**

**చట్టాలు చేసినా,అమలు కానీ బంగారు బాల్యం"...?**

**బాలకార్మికుల పరిశీలనా,పర్యవేక్షణా ఎక్కడా..?**

**ఏడాదిలో రెండు మండలాలలో సుమారుగా 151 పైగా బాల్య వివాహాలు..?**

**కాగితాల పై ఆర్డర్లే తప్ప ..ఆచరణపశూన్యం..?**

ఒంగోలు బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
బాల్యమంటే ఉరకలెత్తే ఉత్సాహం..బాల్యమంటే ఏ బాధలూ లేని ఆనందమయ జీవితం.ప్రతీ క్షణాన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదించడంలో వారు బహు నేర్పరులు.ప్రతీ సందర్భాన్ని ఎంజాయ్ చేయడంలో వారు బాల కోవిదులు.అందుకే అంటారు బాల్యమొక వరమని,అదొక మధుర జ్ఞాపకమని.తిరిగి రాదని తెలిసినా..వస్తే బాగుండని ప్రతి ఒక్కరూ కోరుకునే తీరని కోరిక ఏదైనా ఉంటుందంటే..అది కేవలం బాల్యమే.

**బాల కార్మికులు అంటే ఎవరు..?**

పిల్లలు పనిచేయటం తప్పా..?అంటే కాదు..! పిల్లల ఎదుగుదలలో,వికాస క్రమంలో పనిచేయడమూ ఒక మెట్టు.వయసు, అవగాహనను బట్టి అమ్మానాన్నల రోజువారీ పనుల్లో పిల్లలు సహకరించవచ్చు.జీవన, వృత్తి నైపుణ్యాలను అలవర్చుకోవొచ్చు.14 - 17 ఏళ్ల పిల్లలైతే తమ పాకెట్ మనీ కోసం పనిచేయొచ్చు.అయితే,అది 4.30 గంటల సమయాన్ని మించకూడదు.కానీ,ఇదంతా పాఠశాల విద్యను వదిలేసి కాదు.బడి వయసు పిల్లలు కచ్చితంగా బడిలోనే ఉండాలి.కేవలం బతకటం కోసం పనుల్లో నిమగం కాకూడదు.పిల్లల చేత బలవంతంగా పనిచేయించకూడదు.మానసికంగా, శారీరకంగా,నైతికంగా పిల్లలను ఇబ్బందులకు గురి చేసే పనుల్లో పెడితే - అది నేరమవుతుంది.ప్రమాదకర పరిశ్రమల్లో,శరీర కష్టం ఎక్కువగా



ఉండే చోట పిల్లల చేత పనిచేయించకూడదు.ఇలాంటి వాటిని నియంత్రించడానికి,పర్యవేక్షించడానికి చట్టాలెన్నో ఉన్నాయి.5 - 14 ఏళ్ల బాలలకు మన దేశంలో నిర్బంధ ఉచిత విద్య అమల్లో ఉంది.మరి ఇవన్నీ ఉన్నా బాల కార్మికవ్యవస్థ ఎందుకు కొనసాగుతోంది..? బడి బయట పిల్లలు ఎందుకు ఉంటున్నారు..?అన్న ప్రశ్నకు ప్రభుత్వ పరిపాలన యంత్రాంగం వద్ద జవాబు లేని ప్రశ్న..?

**ప్రభుత్వ పాలకుల విధానాలే కారకం..?**

తొంభైయ్యో దశకంలో ఉధృతంగా సాగిన అక్షరాస్యత ఉద్యమం ఊరూరా చదువు ప్రాధాన్యాన్ని,అవసరాన్నీ గుర్తించటంలో కీలకమైన పాత్ర పోషించింది.ఎన్నో కుటుంబాల్లో వారి పిల్లలు తొలిసారి పాఠశాల గడప తొక్కిన సంఘటనలు నమోదయ్యాయి.చదువు కొనసాగించిన పిల్లలు వాటి ఫలితాలనూ అందుకుంటున్నారు.కళ్ల ముందు చదువు సాధించిన ప్రగతి కనపడుతున్నప్పుడు - ప్రతి అమ్మా,నాన్న తమ పిల్లలను బడికి పంపటానికే ప్రాధాన్యం ఇస్తారు.చాలా గ్రామాల్లో ఆ పరిస్థితిని మనం చూస్తునే ఉన్నాం.ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్నం పథకం ఎందరో పేద పిల్లలు బడికి రావటానికి ఆసరానిస్తోంది.ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో గొప్ప విజయాలను నమోదు చేస్తున్నాయి.ప్రభుత్వం ఆసరా,అవకాశం కల్పిస్తే పిల్లలు బడికి వస్తారని చెప్పటానికి ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే.

**20 కోట్ల మంది బాల కార్మికులు..?**

ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా నేడు 20 కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారన్నది ఒక లెక్క.యునిసెఫ్ గణాంకాల ప్రకారం ఇరవై ఏళ్లుగా వివిధ దేశాలు చేపడుతున్న ప్రణాళికలు,సమాజంలో వస్తున్న మార్పుల కారణంగా బాల కార్మికుల సంఖ్య తగ్గుతూ వస్తోంది.2000లో ప్రపంచంలో 24.55 కోట్ల మంది బాల కార్మికులు ఉంటే - 2004 నాటికి ఆ సంఖ్య 22.23 కోట్లకు తగ్గింది.2008 నాటికి 21.52 కోట్లకు,2012 నాటికి 16.80 కోట్లకు,2016 నాటికి 15.16 కోట్లకు తగ్గుతూ వచ్చింది.ఇదే క్రమం కొనసాగితే - 2020 నాటికి 14 కోట్లకు ఈ సంఖ్య తగ్గాలి.కానీ, అలా తగ్గకపోగా -16 కోట్లకు పెరిగింది. 2024 చివరి నాటికి సుమారుగా ఇంకో కోటి మంది బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందని యునిసెఫ్ అంచనా.నిజానికి వాస్తవిక సంఖ్యలు అన్ని సందర్భాల్లోనూ ఇంతకు రెట్టింపే ఉంటాయన్నది పరిశీలకుల అవగాహన..బాల కార్మికులు ప్రపంచంలోని అత్యధిక దేశాల్లో కనిపించటం సమాజంలోని ఆర్థిక అసమానతలకు ఒక బలమైన సూచిక. పిల్లలను సమాజ సంపదగా చూసినప్పుడే,వారిదైన భవిష్యత్తులో మనం ఇప్పుడు బతకుతున్నామనే స్పృహతో పౌర సమాజం ఉన్నప్పుడే సంపూర్ణంగా బాల కార్మికవ్యవస్థను నిర్మూలించటం సాధ్యం.సోషలిస్టు విధానాలను అనుసరించే దేశాలు పిల్లలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాయి.వారి శారీరక,మానసిక,దైనందిన ప్రపంచాన్ని ఆరోగ్యకరంగా,ఆహ్లాదకరంగా,ఆనందదాయకంగా తీర్చిదిద్దుతాయి.ఆటపాటలు,విద్యా వికాసాలూ బాలల హక్కుగా భావిస్తాయి.ఆ హక్కుకు విలువనిచ్చి,అక్షరాలా పాటిస్తాయి.

**నిరంతర నిజాయితీ కార్యాచరణతోనే నిర్మూలన..?**

బాల కార్మికవ్యవస్థను ప్రణాళికాబద్ధంగా నిర్మూలించాలి తప్ప ఏకపక్షంగా,బలవంతంగా కాదు.బాల కార్మికుడిని పని మాన్పించి,బడిలో చేర్పించటం సులభంగా అనిపించొచ్చు.కానీ,అది పూర్తి ఫలితాలను ఇవ్వదని గతంలో కొన్ని అనుభవాలు రుజువు చేశాయి.బంగ్లాదేశ్‌లో 1993లో లక్షలాది పిల్లలు వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నారని ఓ టీవీ ఛానెల్ ప్రసారం చేసింది.దీనికి అంతర్జాతీయంగా గొప్ప స్పందన వచ్చింది.ఆ వస్త్ర పరిశ్రమతో సంబంధం ఉన్న అంతర్జాతీయ కొనుగోలు సంస్థలు పిల్లలు పనిచేసే పరిశ్రమల నుంచి దుస్తులు తీసుకోబోమని ప్రకటించాయి.దీంతో పరిశ్రమ నుంచి బాలలను తొలగించారు.వారు రోడ్డున పడ్డారు.కొందరు అంతకన్నా ప్రమాదకర పరిశ్రమల్లో,అంతకన్నా తక్కువ జీతాలకు పనికి చేరారు.ఆడపిల్లలు బలవంతంగా వ్యభిచార వృత్తిలో చేర్చబడ్డారు.దీంతో,సమస్య మరింత పెరిగింది.బాల కార్మికులను పనిప్రదేశం నుంచి మార్చటం ఒక్కటే కాదు.వారి వెనుక ఉన్న పరిస్థితులనూ ప్రభుత్వాలు మార్చాలి.చదువు మాకెందుకనే భావమూ చాలామందిలో ఉంటుంది.తమ ఇష్టంతోనే పనిలో ఉన్నామనే భావన,ఇది బాగానే ఉందనే సమర్థింపూ కొన్నిసార్లు బాల కార్మికుల నుంచీ రావొచ్చు.కానీ,ప్రభుత్వం వారిని అన్నివిధాలా మార్చే బాధ్యతను తీసుకోవాల్సిందే..మనదేశంలో బాలలను ప్రమాదకర వృత్తుల్లో పనిచేయించటాన్ని నిషేధిస్తూ 1986లో భారత ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది.దాని ప్రకారం 18 ప్రమాదకర వృత్తులను,65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు.అందులో మందుగుండు సామగ్రి తయారీ,గాజులు,అద్దాల తయారీ వంటి పరిశ్రమలు ఉన్నాయి.కానీ,ఇప్పటికీ శివకాశీ టపాసుల తయారీలో బాలలు పెద్ద సంఖ్యలోనే పాల్గొంటున్నారనే పరిశీలన ఉంది.చట్టాలు చేసినా,చిత్తశుద్ధి లేకపోతే పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది..!మన ప్రభుత్వం 2016 సెప్టెంబరు 1న బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు మరొక ప్రత్యేక చట్టం తెచ్చింది.దీని ప్రకారం14 ఏళ్ల లోపు పిల్లలు ఎవరూ,ఎక్కడా పనిచేయటానికి వీల్లేదు.ఈ చట్టం పై చర్చ జరుగుతున్నప్పుడే మన రాష్ట్రంలో చాలా పెద్ద హడావిడి జరిగింది.ఇటుకల తయారీ,వస్త్ర పరిశ్రమలపైనా,సెలబ్రిటీల ఇళ్లపైనా దాడులు జరిగాయి.యజమానులకు జరిమానాలు విధించారు.టీవీ ఛానెళ్లు భారీగా ప్రచారం చేశాయి.ఆ తరువాత మళ్లీ అలాంటి ప్రచారమూ లేదు,పర్యవేక్షణా లేదు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అనేది ఒక తతంగంలా కాదు..!ఒక నిరంతర కార్యాచరణగా ఉండాలి..

**జిల్లాలో బంగారు బాల్యం కార్యాచరణ " అట్టర్ ప్లాప్ " ..?**

ప్రకాశంజిల్లాలో బాల్య వివాహాల నిషేదం,బాలికల్లో అక్షరాస్యత పెంపు,సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంతో చేపట్టిన బంగారు బాల్యం ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది.దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డుకు ఈ ప్రాజెక్టు ఎంపికైంది.ఆ సంస్థ పరిశీలించిన 13 ప్రాజెక్టుల్లో ప్రథమ స్థానంలో నిలిచిన సంగతి ఇప్పటికీ వీక్షకులకు విధితమే..కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక చొరవ తీసుకొని దీన్ని అమలు చేస్తున్నే ఉన్నారే తప్పా...కార్యాచరణ శూన్యంతో..జిల్లాలో బంగారు బాల్యం కార్యాచరణ " అట్టర్ ప్లాప్ " అయిందంటూ సామాజిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.వివరాల్లోకి ప్రకాశంజిల్లాలో 2024 ఆగస్టు 29న ఒంగోలులో బంగారు బాల్యం ప్రాజెక్టును ప్రారంభించారు. బాలల హక్కుల ఉద్యమ కారుడు,నోబెల్ అవార్డు గ్రహీత డాక్టర్ కైలాస్ సత్యర్థిని ఇక్కడికి తీసుకు వచ్చి ఆయన ద్వారా ప్రాజెక్టును ప్రారంభింపజేశారు.18 ఏళ్లలోపు ఆడ పిల్లల పై ప్రధానంగా దృష్టి సారిస్తూ వారిలో అక్షరాస్యత,ఆరోగ్యం,ఆర్థిక,సామాజిక సామర్థ్యాల పెంపు పై విస్తృత అవగాహనకు శ్రీకారం పలికారు.ప్రజలను చైతన్యం చేయడంలో ఆయా శాఖల అధికారులు,ఉద్యోగులు,స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేశారు.గత ఏడాది నవంబరు 14 నుంచి 20 వరకు ప్రత్యేక వారోత్సవాలు చేపట్టి గ్రామగ్రామానా అవగాహన ర్యాలీలు,ఇతర కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా,మండల,గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీలు ఏర్పాటు చేశారు.అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు, వెలుగు,మెప్మాల ద్వారా మహిళలతో సమావేశాలు నిర్వహిస్తూ రెవెన్యూ,పోలీసు యంత్రాంగం కూడా క్రియాశీలకంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టారు. ఏడాది కాలంగా జిల్లాలో కేవలం 42 బాల్య వివాహాలను స్థానికులు ఇచ్చిన సమాచారంతో అధికారులు అడ్డుకోగలిగారు.ఈ సమయంలో బంగారు బాల్యం ప్రాజెక్టుకు దేశంలో గుర్తింపు ఉన్న స్కోచ్ అవార్డు -24 లభించినప్పటికీ,వాస్తవంగా ఈ ఏడాదిలో 690 కు పై బాల్యవివాహాలు జరిగినప్పటికీ జిల్లా యంత్రాంగానికి నేటికీ ప్రోత్సాహకరంగా నిలవలేకపోవడంతో జిల్లా కలెక్టర్ వారి ఆశయాలకు,ప్రభుత్వ వివిధ శాఖల సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరితో పూర్తిగా వెనుకంజతో " బంగారు బాల్యం " ప్రాజెక్టు కార్యాచరణ ఘోరంగా విఫలమైనట్లుగా విశ్వసనీయ వర్గాలసమాచారం మేరకు నేటి కలెక్టర్ వారి దృష్టికి " సాక్ష్యం "దినపత్రిక ద్వారా తెలపడమైనది.

## డబల్ బెడ్ రూమ్ ల పోరాటానికి వివిధ పార్టీల సంఘీభావం

సెప్టెంబర్ 26,
సాక్ష్యం న్యూస్, తొర్రూరు ప్రతినిధి:
తోరూరులో కట్టి నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం 8వ రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, బహుజన సమాజ్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇండ్ల పోరాటానికి మద్దతుగా హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈదునూరి ప్రసాద్ లతో కలిసి బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల



దగ్గర గత ఎనిమిది రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి బతకమ్మలతో నిరసనలు తెలుపుతుంటే దున్నపోతు మీద వాన పద్ధతి చందంగా ప్రభుత్వం అధికారుల తీరు ఉందని విమర్శించారు. నేడు అనగా శనివారం రెండు పడక గదుల ఇండ్లు పంపిణీ చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులు పలు పార్టీల నాయకులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మద్దతు తెలిపిన సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బీఎస్పీ పార్టీల నాయకులు ఎల్లవేళలా మా మద్దతు మీకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జమ్ముల శ్రీనివాస్, దోనుక దర్గయ్య, మర్క సాంబయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ శోభ, ధర్మన్న, అరుణ, రాధ, సాయిలు, వరలక్ష్మి, షమీనా, అమీనా, మంజుల, అఖిల్, భవాని, రేణుక, ఇల్లు లేని లబ్ధిదారులు గడ్డల మల్లయ్య, రేవూరి శీను, శ్రీలత, మంగళపల్లి కృష్ణ, 300 మంది ఇల్లు లేని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

సిపిఐ వలిగొండ/ సెప్టెంబర్ 26 (సాక్ష్యం):
సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు. వలిగొండ పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పంట భూములను రక్షించుకోవడానికి తిరుగుబాటు చేసిన మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు నడిచి మహిళలను చైతన్యపరిచిన గొప్ప పోరాట యోధురాలని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా యూనివర్సిటీకి తన పేరు పెట్టడం హర్ష నియమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పోలేపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, బొడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, పారుపల్లి నరసింహ, మాధ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!

**నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..**

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

### వాటిని మారుస్తున్నారా?

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

### మేకప్ తొలగించుకోకపోయినా..!

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

### జుట్టుకు దట్టంగా నూనె!

కొంతమంది ఉదయాన్నే తలస్నానం చేయచ్చన్న ఉద్దేశంతో.. రాత్రి పడుకునే ముందే జుట్టుకు నూనె పెడుతుంటారు. అయితే ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదంటున్నారు. ఫలితంగా మొటిమల ముప్పూ తప్పుతుందంటున్నారు.



### వాతావరణమూ ముఖ్యమే!

కొంతమందికి బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే నిద్ర పడుతుంది.. మరికొందరు ఏ కాలమైనా ఏసీ వేసుకొని పడుకుంటారు. నిజానికి నిద్రించే సమయంలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. గాల్లో తేమ ఎక్కువగా ఉండడం, గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోవడం వల్ల.. చర్మం ఎక్కువ సీబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జిడ్డుదనం పెరిగిపోయి మొటిమలొస్తాయి. అదే చల్లటి వాతావరణం ఉంటే.. చర్మం పొడిబారిపోతుంది. ఫలితంగా చర్మాన్ని తేమగా మార్చుకోవడానికి ఎక్కువ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కూడా చర్మం జిడ్డుగా మారి మొటిమల సమస్య వేధిస్తుంది. కాబట్టి పడకగదిలోని వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే ఏసీలు, హ్యూమిడిఫైయర్ల వినియోగం ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు.నిపుణులు.వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీ వంటివి తాగకపోవడం; చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోకపోవడం, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల నైట్ క్రీమ్‌లు వాడడం.. ఇలాంటి అలవాట్ల వల్ల కూడా మొటిమలకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

# కారణాలు గుర్తించాలి!

అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది.అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది. మెరుగైన విద్య లేదా ప్రాంతాలు మారేటప్పుడు కొందరు పిల్లలు ఇలా బడి విషయంలో అయిష్టత చూపించడానికి కారణాలు అనేకం అంటున్నారు నిపుణులు.

అప్పటివరకు అలవాటైన ఉపాధ్యాయులు, వాతావరణం, స్నేహితులను వదిలి వెళ్లడమంటే పిల్లల్లో తెలియని బాధ మొదలవుతుంది. కొత్త బడి, అక్కడి వాతావరణంవంటివి ఎలా ఉంటాయో అనే సందేహం వాళ్లలో భయాన్ని కలిగిస్తుంది. దీంతో అక్కడ చేరడానికి తీవ్ర అనాసక్తి ప్రదర్శిస్తారు. వెళ్లం అంటూ మారాం చేస్తారు. ఆ తర్వాత కూడా కొత్త స్కూల్‌కి వెళ్లాల్సి వచ్చిందంటే వాళ్లలో ఒత్తిడి మొదలవుతుంది. అంతేకాదు, గతంలో స్కూల్ మారినప్పుడు తోటిపిల్లలు చేసిన ర్యాగింగ్, కొత్త టీచర్స్ పెట్టిన పరీక్షలువంటివన్నీ గుర్తొస్తాయి. ఈ ఇబ్బందులు తిరిగి ఎదురవుతాయని ఆందోళనకు లోనవుతారు. అలాగే తన పాత స్నేహితులను మిస్ చేయడం, అటువంటివాళ్లు కొత్త ప్రాంతంలో ఉండరేమో అనుకుంటూ నిరాశపడతారు. ఇవన్నీ వాళ్లను సోషల్ యాంగ్జైటీకి గురయ్యేలా చేస్తాయి. ఇది వాళ్లను చదువులో వెనకబడేలా చేయడమే కాదు, శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి లోనవడానికీ కారణమవుతుంది.

### అవగాహనతో...

పిల్లలెందుకు కొత్త స్కూల్ అంటే అయిష్టత చూపిస్తున్నారని పెద్దవాళ్లు ఆలోచించాలి. వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. సమస్య ఏంటో చెప్పమని పూర్తిగా వినాలి. ఆ తర్వాత కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యేలా చెప్పాలి. మెరుగైన విద్య కోసం లేదా ఉద్యోగరీత్యా ప్రాంతం మారాల్సి వస్తోందన్న విషయాన్ని వివరించాలి. అంతేకాదు, ఇష్టం లేకుండా పిల్లలను కొత్త స్కూల్‌కు బలవంతంగా తీసుకెళ్లకుండా, దానికన్నా ముందు ఆ బడిపై అవగాహన కలిగించాలి. అక్కడి వాతావరణాన్ని అలవాటు చేయడానికి ప్రయత్నించాలి. ఉపాధ్యాయులను కలిసి మాట్లాడి వాళ్ల గురించి పిల్లలకు చెప్పాలి. కొత్తప్రాంతంలోనూ మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చనే ధైర్యాన్నివ్వాలి. దీంతో వాళ్లలో ఆసక్తి కలగడం మొదలవుతుంది. అలాగే పాత స్నేహితులను మరవకుండా కమ్యూనికేట్ చేయించడం మంచిది. అంతేకాదు, స్కూల్‌లో చేరిన తరువాత కూడా ఆ వాతావరణంలో పిల్లలు యిమిడిపోయారా లేదా అనేది చెక్ చేసుకుంటూ ఉంటే చాలు.



# పిల్లల పెంపకంలో.. ఏనుగుల్ని చూసి నేర్చుకోవాలట..!



ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు.ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు. ఇది పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లల మార్కులు, ఆటల్లో పెర్ఫార్మెన్స్ ఎలా ఉన్నా.. వారికి తామున్నామన్న భరోసా కల్పించడం, ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటారు. మరి, దీనివల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని అతి గారాబం చేస్తే.. మరికొందరు తమ పిల్లలే చదువులో ముందుండాలనుకుంటారు.. ఇంకొందరిని ఆటల్లో ప్రోత్సహిస్తుంటారు. అయితే వీటన్నింటి కంటే పిల్లలకు తమ తల్లిదండ్రులు ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. వారి భావోద్వేగాల్ని అర్థం చేసుకొని దానికి తగ్గట్లు నడుచు కుంటే.. ఇద్దరి మధ్య అనుబంధం దృఢమవడంతో పాటు.. పిల్లలూ మంచి వ్యక్తులుగా ఎదుగుతారంటున్నారు. ఇందుకు 'ఎలిఫెంట్ పేరెంటింగ్'నే ఉదహరిస్తున్నారు.

**పిల్లలకు తోడూ-నీడగా!**

ఏనుగుల్ని పరిశీలిస్తే.. అవి వాటి పిల్లల్ని ఎంతో ముద్దు చేస్తాయి. ఎప్పుడూ వాటికి దగ్గరగా ఉంటూనే వాటిని సంరక్షిస్తుంటాయి. ఇలా పిల్లల్ని మన రక్షణ వలయంలో ఉంచుకోవడం వల్ల వారిలో ఒక రకమైన ధైర్యం అలవడుతుంది. దీనివల్ల జీవితంలో ఎలాంటి ఆపద వచ్చినా వారు ధైర్యంగా ఎదుర్కోగలుగుతారంటున్నారు నిపుణులు.

గున్న ఏనుగు తన తల్లితోనే కాదు.. ఇతర ఏనుగులతోనూ ప్రేమగా ఉంటుంది. ఇందుకు ఆ పిల్ల ఏనుగు తల్లే కారణం. ఎందుకంటే తల్లి ఏనుగు చిన్న వయసు నుంచే తన పిల్లల్ని ఇతర ఏనుగులతో కలిసిపోయేలా ప్రోత్సహిస్తుందట! ఇలా మనమూ మన పిల్లల్ని.. మన బంధువులు, స్నేహితులతో కలుపుగోలుగా ఉండడం నేర్పితే.. వారిలో సామాజిక నైపుణ్యాలు అలవడతాయంటున్నారు. ఇది నలుగురిలోనూ దూసుకుపోయే శక్తిని వారికి అందిస్తుందంటున్నారు.

చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రులే కాదు.. వాళ్ల గ్రాండ్‌పేరెంట్స్ పాత్ర కూడా కీలకమే! కాబట్టి ఎలాగైతే పిల్ల ఏనుగులు వాళ్ల కుటుంబంతో గడిపే అవకాశం వాటి తల్లులు తమకు ఇస్తాయో.. అలాగే మన పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తలు, మామలు, ఇతర కుటుంబ సభ్యులతో గడిపేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల అనుబంధాల విలువేంటో చిన్నారులు తెలుసుకోగలరని చెబుతున్నారు.

ఏనుగులు తమ తోటి జంతువులు చేసే పనుల్ని సునిశితంగా పరిశీలిస్తాయట! ఈ క్రమంలోనే పిల్ల ఏనుగులు చాలా విషయాలు నేర్చుకుంటాయట! కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి అలవాటును అలవర్చాలంటున్నారు నిపుణులు. ఎప్పుడూ మొబైల్స్‌తో గడపడం కాకుండా.. పుస్తకాలు చదవడం, ఇతర మంచి పనుల్ని తాము చేస్తూ.. పిల్లలూ చేసేలా ప్రోత్సహించాలంటున్నారు. ఫలితంగా పిల్లలకు మంచి నడవడిక అలవడుతుంది.

ఏనుగులు ఎంత ఓపిగ్గా, ప్రశాంతంగా ఉంటాయో మనం చూస్తుంటాం. తల్లి ఏనుగులోని ఈ లక్షణాల్నే పిల్ల ఏనుగులూ పుణికిపుచ్చుకుంటాయి. ఇదే విధంగా పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటూ, పిల్లలు చెప్పేది ఓపిగ్గా వింటూ.. వారి సమస్యలు తీర్చాలి. అప్పుడే వాళ్లూ ఏదీ దాచుకోకుండా పంచుకోగలుగుతారు. ఈ పారదర్శకత పేరెంట్స్‌కి-పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే ఓపిక, ప్రశాంతత.. పిల్లలూ భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తాయి.

ఏదైనా జంతువు ఒక్క ఏనుగు మీద దాడి చేస్తే.. అన్ని ఏనుగులు గుమిగూడి ప్రతిదాడి చేయడం కొన్ని వీడియోల్లో చూస్తుంటాం. ఇలా కుటుంబంలోనూ అందరూ సమష్టిగా ఉండడం వల్ల ఎలాంటి ఆపదనైనా కలిసికట్టుగా ఎదుర్కోవచ్చని పిల్లలకు అర్థమవుతుంది. కాబట్టి పిల్లల ముందు భార్యాభర్తలిద్దరూ కీచులాడుకోవడం కాకుండా.. స్నేహితుల్లా మెలగాలి. దీనివల్ల వారూ పెద్దయ్యాక వారి భాగస్వామితో ప్రేమగా ఉండగలుగుతారు.

**అతి వద్దు!**

అయితే ఏనుగుల్ని చూసి నేర్చుకోమన్నారు కదా అని.. ఎప్పుడూ పిల్లల వెంటే ఉంటూ వారిని అతి గారాబం చేయడం, ప్రతి విషయంలో వారిని అదుపు చేసి వారి స్వేచ్ఛను హరించడం, ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహించకపోవడం.. వంటి పొరపాట్లు అస్సలు చేయకూడదంటున్నారు నిపుణులు. దీనివల్ల వాళ్లు మరీ సున్నిత మనస్కులుగా తయారయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. కాబట్టి మనం నేర్పే ఏ విషయమైనా వారిలో అభద్రతను తొలగించి.. ధైర్యంగా ముందుకు సాగేలా ఉండాలంటున్నారు.

# నేలపైనే కూర్చొని తినాలట!



**ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..**

### కండరాలు దృఢంగా!

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుంది. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

### జీర్ణక్రియ సాఫీగా..

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

### బరువు తగ్గచ్చు..

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చుట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### బంధాలు పటిష్టం..

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది. ఇది పరోక్షంగా అనుబంధాల్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.అయితే నడుమునొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం.. వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలు!



# భారత్–ఏ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫామ్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా–ఏ జరిగిన రెండో అనధికారిక టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో ఈ వెటరన్ టీమిండియా బ్యాటర్ భారీ శతకంతో చెలరేగాడు. 210 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతనికి తోడుగా సాయి సుదర్శన్(172 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 100) కూడా శతక్కొట్టడంతో ఈ మ్యాచ్‌లో భారత్–ఏ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 412 పరుగుల భారీ లక్ష్యచేధనలో భారత్–ఏ 91.3 ఓవర్లలో 5 వికెట్లకు 413 పరుగులు చేసి గెలుపొందింది. రాహుల్, సాయి సుదర్శన్‌కు తోడుగా కెప్టెన్ ధ్రువ్ జురెల్(66 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించాడు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(16 నాటౌట్)తో కలిసి కేఎల్ రాహుల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా–ఏ జట్టు 420 పరుగుల భారీ స్కోర్ చేసింది.

అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే కుప్పకూలింది. సాయి సుదర్శన్(75) మినహా అంతా విఫలమయ్యారు. 226 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 185 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, మనవ్ సుతార్ మూడేసి వికెట్లు తీయగా.. సిరాజ్, యశ్ ఠాకూర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌తో ఆధిక్యంతో భారత్ ముందు 412 పరుగుల లక్ష్యం నమోదవ్వగా.. భారత్–ఏ 413 పరుగులు చేసి గెలుపొందింది. అక్టోబర్ 2 నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో టీమిండియా రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. తొలి మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు పడగా.. గాయంతో రిషభ్ పంత్ దూరమయ్యాడు. ఆకాష్ దీప్‌కు చోటు దక్కలేదు. రిషభ్ పంత్ గైర్హాజరీ నేపథ్యంలో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు జడేజాకు దక్కాయి. భారత్–ఏ జట్టు తరఫున మెరుగైన ప్రదర్శన చేసిన దేవదత్ పడిక్కల్‌కు అవకాశం దక్కగా..అభిమన్యు ఈశ్వరన్‌కు నిరాశే ఎదురైంది.

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.

# టీమిండియాలో 3 కీలక మార్పులు..

భారత జట్టు ఇప్పటికే ఆసియా కప్ 2025 ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ పాకిస్తాన్‌తో తలపడేందుకు సిద్ధమైంది. అయితే, తన చిరకాల ప్రత్యర్థితో జరిగే ఫైనల్‌కు ముందు, భారత జట్టు శ్రీలంకతో ఒక చివరి సూపర్ ఫోర్ మ్యాచ్ కూడా




ఆడనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియాలో గణనీయమైన మార్పులు జరిగే అవకాశం ఉంది. ఫైనల్‌కు ముందు భారత జట్టు యాజమాన్యం కొంతమంది ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వవచ్చు అని తెలుస్తోంది. వారి స్థానంలో బెంచ్ మీద ఆటగాళ్లను బరిలోకి దింపనుంది. శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో టీం ఇండియాలో మూడు మార్పులు చేయడం ఖాయం. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, టీమిండియాలో ఆ మూడు మార్పులు ఏమిటి? మొదటి మార్పు నిస్సందేహంగా జస్ప్రీత్ బుమ్రా అవుతుంది. అతనికి విరామం ఇవ్వవచ్చు. అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవచ్చు. అతనితో పాటు, టీం ఇండియా మరోసారి వరుణ్ చక్రవర్తి స్థానంలో హర్షిత్ రాణాను తీసుకోవచ్చు. జట్టులో మూడవ మార్పు హార్దిక్ పాండ్యా లేదా తిలక్ వర్మ కావొచ్చు. ఈ ఇద్దరు ఆటగాళ్లలో ఒకరిని తొలగించడం ద్వారా, భారత జట్టు రింకు సింగ్ లేదా జితేష్ శర్మను తీసుకోవచ్చు. 2025 ఆసియా కప్‌లో టీమిండియా విజయం దిశగా దూసుకుపోతోంది. టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టుగా నిలిచింది. ఇప్పుడు ఆ రికార్డును నిలబెట్టుకుని ఫైనల్‌కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో జట్టులో కీలక మార్పులకు అవకాశం తక్కువగా కనిపిస్తోంది.

**శ్రీలంకతో భారత్ ప్లేయింగ్ 11:**

%అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, రింకు సింగ్/జితేష్ శర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా/తిలక్ వర్మ, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్.




# భారత్‌ను రెచ్చగొట్టేందుకు ఆ సైగలు చేయలేదు


## పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ముందు పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాను ఎలాంటి తప్పిదం చేయలేదని గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హరీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన జెట్ ఫైట్స్‌ను కూల్చేశామని ప్రేక్షకులకు తెలియజేస్తూ .. 6-0 అనే సంజ్ఞలు చేశాడు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడుల సమయంలో భారత్‌కు చెందిన 6 రాఫెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ అబద్ధపు ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు ప్రపంచానికి చూపించలేదు. కానీ భారత్‌పై తామే యుద్ధం గెలిచామని సంబరాలు చేసుకుంది. భారత్‌తో మ్యాచ్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేస్తూ హరీస్ రౌఫ్ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతేకాకుండా కవ్వింపులకు పాల్పడుతూ భారత ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు.అయితే హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భారత అభిమానులు అతన్ని సోషల్ మీడియా వేదికగా ఏకీపారేసారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ వివరణ కోరగా.. తాను భారత్‌ను ఉద్దేశించి ఆ సంజ్ఞలు చేయలేదని వాదించినట్లు సమాచారం. హాఫ్ సెంచరీ అనంతరం గన్ ఎక్కుపెట్టి సంబరాలు చేసుకున్న పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్‌జాద్ ఫర్హాన్ సైతం.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తన సంబరాల వెనుక ఎలాంటి రాజకీయపరమైన చర్య లేదని, గతంలో ధోనీ, కోహ్లీ కూడా ఇలా సంబరాలు చేసుకున్నారని ఫర్హాన్ ఐసీసీకి వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరి మ్యాచ్ ఫీజులో ఐసీసీ కోత విధించే అవకాశం ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయనుంది. క్రికెట్ మ్యాచ్‌లో రాజకీయపరమైన విషయాలను ప్రస్తావించడం, సంజ్ఞలు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ఇక పాక్‌పై విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఐసీసీ మందలించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

# భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని

## పాకిస్థాన్ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్

ఆసియా కప్ 2025 టోర్నీలో మరోసారి భారత్, పాకిస్థాన్ జట్లు తలపడున్నాయి. ఇరు జట్లు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటికే దాయాదీ దేశాలు రెండు సార్లు తలపడ్డాయి. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ



పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముచ్చటగా మూడోసారి భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడుతున్నాయి.ఆసియా కప్ చరిత్రలోనే భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఫైనల్లో భారత్‌ను ఓడిస్తామని పాకిస్థాన్ ఆటగాళ్లు సవాల్ విసిరారు. దాంతో ఈ మ్యాచ్‌పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది.హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ అన్నాడు. అయితే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మను త్వరగా ఔట్ చేస్తే భారత్‌ను ఓడించవచ్చని పాక్ ఆటగాళ్లకు సూచించాడు. 'భారత్‌తో మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యే మైండ్‌సెట్ నుంచి పాకిస్థాన్ ఆటగాళ్లు బయటకు రావాలి. బంగ్లాదేశ్‌పై ఎలా ఆడారో అలాగే భారత్‌ను ఓడించాలి. మొత్తం 20 ఓవర్లూ బౌలింగ్ చేయకుండా.. 10 వికెట్లు తీసేందుకు ప్రయత్నించాలి.ముఖ్యంగా అభిషేక్ శర్మను తొలి మూడు ఓవర్లలోనే ఔట్ చేయాలి. అప్పుడే భారత్‌పై ఒత్తిడి పెట్టవచ్చు. భారత్‌కు ఇప్పటి వరకు వచ్చిన ఆరంభాలన్నీ అభిషేక్ శర్మ అందించినవే. అభిషేక్ శర్మను ఔట్ చేయకపోతే మాత్రం పాకిస్థాన్ గెలవడం కష్టం. అభిషేక్ తప్పిదం చేయడం కూడా చాలా తక్కువ. కాబట్టి అతనిపై అటాకింగ్ బౌలింగ్ చేయాలి. అప్పుడే మిగతా భారత్ బ్యాటర్లు ఆచితూచి ఆడేందుకు ప్రయత్నిస్తారు. పరుగుల కోసం కష్టపడుతారు. అయితే భారత్ తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్కడ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నాడు. పాక్‌పై టాప్ క్లాస్ ఆటను ఆడాలని భారత్‌కు చెబుతాడు. చెత్త జట్టుతో దిగినా.. నాసికరంగా ఆడినా.. పాక్ ఫైనల్ చేరుకుంది. తుదిపోరులో మాత్రం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తారని భావిస్తున్నా.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు.

# పాక్ ఓవర్ యాక్షన్ ఆటగాళ్లపై నిషేధం

ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారిగా తలపడనున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది.

ఇప్పుడు, సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు హ్యాట్రిక్ విజయాలు సాధించి తన టైటిల్‌ను కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టైటిల్ పోరుకు ముందు పాకిస్తాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. అయితే, పాక్ ఇద్దరు ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ నిషేధం ఎదుర్కోవలసి రావొచ్చు. దీనికి ప్రధాన కారణం బయటపడింది. ఆసియా కప్ 2025లో టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ వింత చర్యలతో టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహానికి కారణమైంది. దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసి మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ సెప్టెంబర్ 26 శుక్రవారం జరుగుతుంది. ఇద్దరు ఆటగాళ్లు దోషులుగా



తేలితే, వారిపై తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్ ఆడకుండా కూడా వారిని నిషేధించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 21న దుబాయ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ సూపర్ ఫోర్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ రెండోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీ సాధించిన తర్వాత ఏకే 47 పేల్చుతూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో విమానాలను నేల కూల్చినట్లు సంజ్ఞ చేశాడు. బీసీసీఐ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కు ఫిర్యాదు చేసింది. ఈమెయిల్ తో పాటు హారిస్ రౌఫ్, సాహిబ్జాదా ఫర్హాన్ ల వీడియోలను కూడా పంపారు. ఈ సందర్భంగా, పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ ఏకే 47లా వేడుకను వివరించాడు.తన తుపాకీ వేడుక గురించి ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇది కేవలం వేడుక క్షణం మాత్రమే అని అన్నాడు. "నేను హాఫ్ సెంచరీ కొట్టిన తర్వాత పెద్దగా జరుపుకోను, కానీ అకస్మాత్తుగా ఈ రోజు జరుపుకోవాలని నాకు అనిపించింది. నేను అలాగే చేశాను. ప్రజలు దానిని ఎలా తీసుకుంటారో నాకు తెలియదు. నేను అది పట్టించుకోను" అంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో, ఫర్హాన్ ఉద్దేశపూర్వకంగా ఇలా చేశాడని, తనకు ఎటువంటి విచారం లేదని ఇప్పటికే పేర్కొన్నాడని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. "మేం పూర్తి పత్రాన్ని సిద్ధం చేసి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు పంపాం." %ూజదీ% ఫిర్యాదు తర్వాత , సూర్యకుమార్ యాదవ్ విచారణ సెప్టెంబర్ 25న %×జజ% ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు జరిగింది. నివేదికల ప్రకారం, రిఫరీ సెప్టెంబర్ 26న తన తుది నిర్ణయాన్ని వెలువరించనున్నాడు. ఈ నిర్ణయం భారత కెప్టెన్‌కు వ్యతిరేకంగా జరిగితే , అతనికి హెచ్చరిక లేదా అతని మ్యాచ్ ఫీజులో ఒక శాతం జరిమానా విధించవచ్చు.

# టీమిండియా టెస్ట్ టీమ్ నుంచి కరుణ్ నాయర్ ఔట్..

వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగు టెస్ట్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో అతనిపై వేటు పడింది. తాజాగా తన వేటుపై స్పందించిన కరుణ్ నాయర్ నిరాశ వ్యక్తం చేశాడు. తనను ఎందుకు తప్పించారో తెలియదని, సెలెక్టర్లనే అడగాలని తెలిపాడు.'నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మాటలు రావడం లేదు. దీని గురించి మీరు సెలెక్టర్లనే అడగాలి. ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో నేను 50 పరుగులు చేశాను. తొలి ఇన్నింగ్స్‌లో నేనే టాప్ స్కోరర్‌గా నిలిచాను. జట్టుకు నా వంతు సహాయ సహకారాన్ని అందించాను. ముఖ్యంగా ఆ మ్యాచ్‌లో మేం విజయం సాధించాం. కానీ సెలెక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. నాకు జట్టులో స్థానం ఉంటుందని భావించాను.ప్రస్తుతానికి నేను చేయగలిగేది కూడా ఏమీ లేదు. నేను మరింత కష్టపడాలి. నా కెరీర్ గురించి నేను చాలా క్లారిటీతో ఉన్నాను. నా సాయశక్తులా ప్రయత్నించాను. కానీ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని గౌరవించాలి. ఇప్పుడు నేను రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నాను.'అని కరుణ్ నాయర్



చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో తాము ఆశించిన రీతిలో రాణించకపోవడంతోనే కరుణ్ నాయర్‌పై వేటు వేసామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టు ప్రకటన అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేం మరింత నిలకడైన ప్రదర్శనను ఆశించాం. ఒక్క ఇన్నింగ్స్ గురించి మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం సమయంలో పడిక్కల్ కాస్త మెరుగైన ప్రదర్శన ఇవ్వగలడని మేం భావిస్తున్నాం. మేం అందరికీ 15-20 టెస్ట్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇవ్వలేం.'అని గవాస్కర్ సమాధానమిచ్చాడు. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభం కానుంది.

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.



# నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' చిత్రం నుంచి సంక్రాంతి టీజర్ విడుదల

## ఈ సంక్రాంతికి వినోదంగా విందుని హామీ ఇస్తున్న టీజర్

తనదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులకు వినోదాల విందుని హామీ ఇచ్చింది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీజర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో.. ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆభరణాల ప్రకటన స్పూఫ్ తో ప్రారంభమైన టీజర్, ఆ తర్వాత సినిమాలోని ఉత్సాహభరితమైన దృశ్యాలను ఆవిష్కరించింది. నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అనంతమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు.. ఆయన ఈ సినిమా యొక్క గుండె మాత్రమే కాకుండా, సంక్రాంతి వేడుకలకు ముఖం కూడా అని చాటి చెబుతోంది. పండుగ ఉత్సాహం, రంగురంగుల సెట్లు, మాస్ అంశాలు, కామెడీ, రొమాన్స్ మేళవింపుతో ఎంతో వినోదభరితంగా రూపొందిన ఈ టీజర్ కట్టిపడేస్తోంది. సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీజర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నవీన్ పొలిశెట్టి రచయిత కావడం విశేషం. తన రచయితల బృందంతో కలిసి వినోదభరితమైన స్క్రిప్ట్ ని అందించారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి కేవలం నవ్వులు పంచడం మాత్రమే కాకుండా, అసలు సిసలైన పండుగ సినిమాని అందించడానికి సిద్ధమవుతున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, ఛాయాగ్రాహకుడిగా జె యువరాజ్ వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా విడుదలైన టీజర్, ఆ అంచనాలను రెట్టింపు చేసింది.



## సెప్టెంబర్ 28న హైదరాబాద్‌లో జరిగే కాంతార: చాప్టర్ 1 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరు కానున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్



కాంతారతో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి మోస్ట్ ఎవైటెడ్ ప్రీక్వెల్ కాంతారా: చాప్టర్ 1తో రాబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. ప్రఖ్యాత పాన్-ఇండియా నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ అన్ని భాషలలో హ్యూజ్ బజ్ క్రియేట్ అంచనాలను భారీగా పెంచింది. హైప్‌ను నెక్స్ట్ లెవల్ లోకి తీసుకెళ్తు సెప్టెంబర్ 28న హైదరాబాద్‌లో మ్యాసీవ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను టీం అనౌన్స్ చేసింది. ఈ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ హాజరు కానున్నారు. ఎన్టీఆర్ హాజరుకావడంతో సినిమా ప్రీ-రిలీజ్ ప్రమోషన్‌కి మరింత బలాన్ని చేకూర్చనున్నారు. మైథాలజీ, రీజినల్ ట్రెడిషన్స్ ని అద్భుతంగా ఆవిష్కరించబోతున్న ఈ చిత్రం విజువల్ వండర్ గా ఉండబోతోంది. అక్టోబర్ 2వ తేదీకి కౌంట్‌డౌన్ మొదలుకావడంతో 'కాంతార: చాప్టర్ 1' ఈ ఫెస్టివల్ సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా నిలవనుంది.

## ఒక వారం పాటు మరోసారి థియేటర్లలోకి రానున్న అవతార్: ది వే ఆఫ్ వాటర్

జేమ్స్ కామెరూన్ యొక్క అవతార్: ది వే ఆఫ్ వాటర్ భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రం. అక్టోబర్ 2, 2025 నుండి ఒక వారం పాటు ఈ చిత్రం 3Dలో థియేటర్లలో మళ్లీ విడుదల కానుంది. డిసెంబర్ 19, 2025న విడుదల కానున్న అవతార్: ఫైర్ అండ్ యాష్ కు ముందుగానే ఈ ఆస్కార్ అవార్డు గెలుచుకున్న చిత్రం, పాండోరా యొక్క అద్భుతమైన నీటి అడుగుని ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకులకు అందిస్తుంది.

2022లో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. సామ్ వర్తింగ్టన్, జో సల్డానా, సిగౌర్నీ వీవర్, కేట్ విన్స్‌లెట్, స్టీఫెన్ లాంగ్ నటించిన సులీ కుటుంబం యొక్క భావోద్వేగ ప్రయాణాన్ని మరోసారి ఆస్వాదించండి. 20th సెంచరీ స్టూడియోస్ ఇండియా ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2025 నుండి భారతదేశంలోని థియేటర్లలో 3Dలో ఒక వారం పాటు విడుదల చేస్తోంది. ఇది అమెరికా రీ-రిలీజ్ కంటే ఒక రోజు ముందు.



# ఓటీటీలోకి మళయాళ హిట్ మూవీ హృదయపూర్వం

విలక్షణ పాత్రలతో మెప్పించే మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం'. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు- వసూలుచేసిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సందీప్ బాలకృష్ణన్ (మోహన్‌లాల్)కు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆర్మీ కర్నల్ రవిచంద్రన్ గుండెను వైద్యులు అమరుస్తారు. అతడి ఆరోగ్యం కుదుటపడేవరకూ సహాయం చేయడానికి తోడుగా జెర్రీ (సంగీత్ ప్రతాప్)ను ఆస్పత్రి నియమిస్తుంది. సందీప్ తాను నడుపుతున్న క్లౌడ్ కిచెన్ వ్యవహారాలు చూసుకుంటూ ఉండగా, కర్నల్ రవిచంద్రన్ కుమార్తె హరిత (మాళవిక మోహనన్) అతడి దగ్గరకు వస్తుంది. తనకు నిశ్చితార్థం కుదిరిందని, ఆ వేడుకకు రావాలని కోరుతుంది. తొలుత రానని చెప్పినా, ఆ తర్వాత జెర్రీతో కలిసి సందీప్ పుణె వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హరిత నిశ్చితార్థం ఆగిపోవడానికి కారణం ఎవరు? కర్నల్ రవి భార్య, కుమార్తె హరిత.. సందీప్‌పై చూపిన ప్రేమ, ఆప్యాయత ఎలాంటి పరిస్థితులకు దారితీసింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి మరణించిన వేరొకరి అవయవాలను అమర్చడం ఒకరకంగా ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చినట్లే. ఈ నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో కథలు వచ్చాయి. 'హృదయపూర్వం' కూడా ఈతరహా నేపథ్యమే అయినా, దర్శకుడు సత్యన్ అంతికాడ్ దీనిని ఒక అందమైన ప్రయాణంలా తీర్చిదిద్ది ప్రేక్షకులను మెప్పించారు. అందుకే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ హిట్ అందుకుంది. కర్నల్ రవిచంద్రన్ గుండెను సందీప్‌కు అమర్చడంతోనే నేరుగా కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత నెమ్మదిగా సందీప్ నేపథ్యం, అతడి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించాడు. సందీప్, జెర్రీలు పుణె వెళ్లిన తర్వాత కథలో




అసలైన సంఘర్షణ మొదలవుతుంది. అనుకోకుండా హరిత నిశ్చితార్థం ఆగిపోవడం, సందీప్ రెండు వారాల పాటు- పుణెలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తుంది. ఇక్కడినుంచి కథ రొమాంటిక్ టర్న్ తీసుకుంటుంది. హరిత ఇంటికి సందీప్ వెళ్లిన దగ్గరి నుంచి వారి మధ్య వచ్చే సన్నివేశాలు సరదాగా సాగిపోతూ చక్కటి వినోదాన్ని పంచుతాయి. అటు తల్లి, ఇటు- కుమార్తె సందీప్‌పై చూపే చొరవ, దానిని అతడు అర్థం చేసుకొనే తీరు, మధ్యలో జెర్రీ చేసే హంగామా అలరిస్తుంది. సందీప్‌ను వెతక్కుంటూ అతడి బావ పణికర్ పుణెకు వచ్చిన తర్వాత వినోదం పాళ్లు మరింత పెరుగుతాయి. ఒక బలమైన ఎమోషనల్ నోట్‌తో సినిమాను ముగించిన తీరు బాగుంది. సందీప్ బాలకృష్ణన్ వంటి పాత్రలు చేయడం మోహన్‌లాల్‌కు వెన్నతో పెట్టిన విద్య. అయితే, ఆ పాత్రకు ఎంత చేయాలో అంతే చేశారు. ఆయన చేసే ఒక్క ఫైట్ కూడా చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఇక చెర్రీగా సంగీత్ నవ్వులు పంచాడు. హరితగా మాళవిక మోహనన్, ఆమె తల్లి పాత్రలో సంగీత మాధవన్ నాయర్ ఒదిగిపోయారు. సందీప్ బావ పాత్రలో సిద్ధిఖీ నటన మరో హైలైట్. ఆయన ఉన్నంతసేపు స్క్రీన్‌పై నవ్వుల టపాసులు పేలుతూనే ఉంటాయి. సాంకేతికంగా సినిమా బాగానే ఉంది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతోంది.

## ఓజి విజయం .. సుజిత్ త్యాగాలకు నిదర్శనం

'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.



## ఓటీటీలోకి వస్తున్న మదరాసి

అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ-వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.




# వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756